మీకు ఆస్తి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 289 విశాఖపట్నం, 9 సెప్టెంబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

ప్రపంచంలో ఐదో ఆర్థిక శక్తిగా భారత్ అవతరించడం సాధారణమైన ఘనత కాదు

ప్రపంచంలో ఐదో ఆర్థికశక్తిగా అవతరించడం సాధారణమైన ఘనత కాదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభిప్రాయ పడ్డారు. భవిష్యత్తులో మనం మరిన్ని లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన ఆత్మ విశ్వాసాన్ని ఈ ఐదోస్థానం కల్పిస్తుందన్నారు. ప్రతి భారతీయుడు గర్వపడే విషయమని, ఇదే ఉత్సాహాన్ని, ఇదే పనితీరును ముందు ముందు కూడా కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

సూరత్ లో మెగా మెడికల్ క్యాంప్ ను మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశంలోని పేదప్రజల కోసం ఎనిమిది సంవత్సరాల్లో 3 కోట్ల ఇళ్లు నిర్మించినట్లు తెలిపారు. 10లక్షల ఇళ్లు గుజరాత్‌లోనే ఉన్నాయని, రాష్ట్రంలో 97శాతం

(మిగతా 2లో)

కర్నాటకలో హిజాబ్ నిషేధంపై సుప్రీం విచారణ

12కు వాయిదా

కర్నాటకలో హిజాబ్ నిషేధం వ్యవహారం ఇవాళ సుప్రీంకోర్టులో మరోసారి విచారణకు వచ్చింది. హిజాబ్ నిషేధాన్ని సమర్థిస్తూ, వ్యతిరేకిస్తూ లాయర్లు వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఓ దశలో సుప్రీం ద్విసభ్య ధర్మాసనంలో న్యాయమూర్తి హేమంత్ గుప్తాతో పిటిషనర్ తరపు లాయర్ వాదనకు దిగారు. దీనిపై ఆయన అగ్రహం వ్యక్తం చేశారు.చివరికి పిటిషన్ ను ఈ నెల 12కు వాయిదా వేసింది.

ఈనెల 5న ఇదే పిటిషన్లపై విచారణ సందర్భంగా ఒక వ్యక్తికి మతాన్ని ఆచరించే హక్కు ఉందని సుప్రీంకోర్టు తెలిపింది. అయితే దానిని అనుసరించి దుస్తుల కోడ్‌ను అనుసరించే పాఠశాలకు తీసుకెళ్లవచ్చు అనేది ప్రశ్న అని పేర్కొంది.

ఆగస్టు 29న హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కర్నాటక ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది. దీనిపై పిటిషనర్లు మరింత సమయం కోరగా. కొన్నింటికి మినహాయింపునిచ్చింది. విచారణను సెప్టెంబర్ 5కి షెడ్యూల్ చేసింది.

అంతకు ముందు తరగతి గదుల్లో హిజాబ్ ధరించే హక్కును కోరుతూ ఉడిపిలోని ప్రీ యూనివర్సిటీ కాలేజీల్లో చదువుతున్న ముస్లిం బాలికలు దాఖలు చేసిన పిటిషన్లను మార్చి 15న కర్నాటక హైకోర్టు ఫుల్ బెంచ్ కొట్టివేసింది. ఇస్లాంలో హిజాబ్ ధరించడం

(మిగతా 2లో)

'యంత్రసేవ' పరికరాలు రైతులకు అందుబాటులో ఉండాలి

తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో అగ్రి ఇన్‌ఫ్రా, ధాన్యం సేకరణ, సీఎం యాప్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు ఆర్బీకేల పరిధిలో యంత్ర సేవ కింద ఇస్తున్న పరికరాలు, యంత్రాలు అన్నీకూడా రైతులకు అందుబాటులో ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు. సంబంధిత ఆర్బీకేల పరిధిలో ఉన్న యంత్రాలు ఏంటి? పరికరాలు ఏంటి? వాటిద్వారా ఎలాంటి సేవలు లభిస్తాయన్న వివరాలు ఆర్బీకేల్లో ఉంచాలన్నారు.

ఈ వివరాలతో సమగ్రమైన పోస్టర్లను ఆర్బీకేల్లో డిస్‌ప్లే చేయాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న యంత్రాలు, వాటి సేవల వివరాలను సమగ్రంగా రైతులకు తెలియజేసేలా ఈ పోస్టర్లను రూపొందించాలని పేర్కొన్నారు. వైయస్సార్ యంత్రసేవ కింద పంపిణీ చేసిన వ్యవసాయ ఉపకరణాల వివరాలను అధికారులు సీఎం జగన్‌కు అందించారు.

10,750 ఆర్బీకేల పరిధిలో ఇప్పటికే 6525 ఆర్బీకేల్లో యంత్రసేవ కింద వ్యవసాయ ఉపకరణాల పంపిణీ ఇప్పటికే పూర్తి అయినట్లు తెలిపారు. 1615 క్లస్టర్ లెవల్ సీహెచ్‌సీల్లో 391 చోట్ల ఇప్పటికే యంత్రసేవ కింద హార్వెస్టర్లతో పాటు పలు రకాల యంత్రాలు ఆర్బీకేలకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రూ. 690.87 కోట్ల విలువైన పరికరాలు ప్రభుత్వం అందించగా.. ఇందులో 240.67కోట్ల సబ్సిడీ అందించినట్లు చెప్పారు. మిగిలిన ఆర్బీకేల్లో కూడా 2022-23కు సంబంధించి యంత్ర సేవకు సంబంధించి కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు.

సుమారు 7 లక్షల మందికి యంత్రాలు, పరికరాలు ఇచ్చేందుకు సిద్ధంగా కార్యాచరణ. 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రైతులకు యంత్రసేవకింద పరికరాలు, మిగిలిన 20శాతం మిగిలిన వారికి. షెడ్యూల్డ్ ఏరియాల్లో 80శాతం ఎస్టీ రైతులకు ఇవ్వాలని నిర్ణయం. ఆర్బీకే యూనిట్‌గా పీటీ పంపిణీ జరగాలన్న సీఎం. దీనికోసం రూ.1325 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం. ఇందులో ప్రభుత్వ సబ్సిడీ రూ.1014 కోట్లు. ఆర్బీకేల పరిధిలో కలెక్షన్ సెంటర్లు, కోల్డ్‌రూమ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి అధికారులకు సీఎం ఆదేశం. పీలైనంత త్వరగా పీటీ నిర్మాణాలు పూర్తిచేయాలన్న సీఎం. అలాగే ఆర్బీకేల్లో గోదాముల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని సీఎం ఆదేశం. చేయూత ద్వారా సుస్థిర ఆర్థిక ప్రగతికి స్వయం ఉపాధి పథకాలు కొనసాగించాలన్న సీఎం. వారికి పశువులను పంపిణీచేయడం ద్వారా పాల ఉత్పత్తి, విక్రయం తదితర వ్యాపారాల ప్రక్రియ కొనసాగాలన్న సీఎం. దీనివల్ల

(మిగతా 2లో)

ఉక్కు శాఖ మంత్రితో జీవీఎల్ భేటీ

ఏపీకి చెందిన బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు గురువారం ఢిల్లీలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియాతో భేటీ అయ్యారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి కీలకమైన వర్కింగ్ కేపిటల్ అంశంపై ఆయన కేంద్ర మంత్రితో చర్చించారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆయన కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని సింధియా అక్కడికక్కడే జీవీఎల్‌కు హామీ ఇచ్చారు.

విశాఖ ఉక్కు కర్మాగారం వర్కింగ్ క్యాపిటల్ సమస్యతో సతమతం అవుతోందని ఈ సందర్భంగా జీవీఎల్ తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే కేంద్ర మంత్రిత్వ శాఖ జోక్యం తప్పనిసరి అని ఆయన తెలిపారు. గతేడాది రూ.913 కోట్ల నికర లాభాన్ని ఆర్జించిన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రస్తుత సంవత్సరంలో వర్కింగ్ మెటీరియల్ అందుబాటులో లేకపోవడం, అధిక ముడిసరుకు ధర

(మిగతా 2లో)

విద్యార్థుల్లో సామర్థ్యాలు, పోటీతత్వం అలవరచండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యార్థుల్లో సామర్థ్యాలు, పోటీతత్వం అలవరచే దిశగా అధ్యాపకులు కృషిచేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. నేడు ఏయూ కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగంలో ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజా వారోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన జీవితంలో అత్యధిక సమయం అధ్యాపకులు, గురువులతో గడపటం జరుగుతుందన్నారు. వారి ప్రభావం మనపై ఎంతో ఉంటుందన్నారు. ఉపాధ్యాయ వ్యవస్థ బలంగా ఉండాలన్నారు. సమాజ నిర్మాతలుగా గురువులు నిలుస్తారన్నారు. మనలో వ్యక్తిత్వం, వైఖరులు, విలువలు, ఆత్మస్థైర్యం, నైపుణ్యాలు వంటి విభిన్న అంశాలను పెంపొందించే పోరాట శక్తిగా అవార్యులు నిలుస్తారన్నారు.

కార్యక్రమంలో ఐసిఎసఐ విశాఖ కేంద్రం చైర్మన్ వగీర జొన్నాడ, పూర్వ చైర్మన్ విఠల్ కుమార్, బుర్రా భార్గవ, కార్యదర్శి మనోజ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం పలువురు అధ్యాపకులను సంస్థ తరపున సత్కరించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):

విశాఖపట్టణం, సెప్టెంబరు 08: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోగులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున వైద్యులకు సూచించారు. గురువారం ఉదయం జీవీఎంసీ జోన్ 4 మున్సిపల్ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల తో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం జీవీఎంసీ పరిధిలో డెంగ్యూ , మలేరియా మొదలగు సీజనల్ వ్యాధుల ప్రాబల్యం పట్ల సునిశితంగా సమీక్ష చేస్తూ వ్యాధి నిర్మూలన మరియు నియంత్రణ కార్యక్రమాల పట్ల వైద్యాధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైద్యులందరూ తమ పరిధి లో ఉన్న ప్రతీ ఇంటినీ సందర్శించాలని అన్నారు. వ్యాధుల పట్ల ముందస్తు అవగాహన ప్రజలకు కల్పించాలని పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహిస్తున్న డ్రైడే డ్రైడే సమర్థవంతంగా అమలు చేయాలని, డెంగీ వ్యాధి నమోదు అయిన మరియు అవుతున్న ప్రాంతాల్లో తరచూ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజలను దోమల నిర్మూలన మరియు వ్యాధి నియంత్రణ పై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యాధికారులు మరియు వారి సిబ్బంది సెలవు పెట్టిన వారు మినహా మిగిలిన అందరూ 100% ప్రతీ రోజు బయోమెట్రిక్ హాజరు చేయాలని ఆదేశించారు. వ్యధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం సహించేది లేదని స్పష్టం చేశారు. అనుపతికి వచ్చే రోగులను జాగ్రత్తగా పరిశీలించి, వ్యాధి లక్షణాలను బట్టి మంచి వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మాతృ మరియు శిశు మరణాలు జరగకుండా

వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి గర్భిణీ స్త్రీ ని విధిగా నాలుగు సార్లు కి తక్కువ కాకుండా పరీక్షలు చెయ్యాలని సూచించారు. యుక్త వయస్సు వివాహాలు, గర్భధారణ నివారించేందుకు గాను అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. బూస్టర్ డోస్ కోవిడ్ వాక్సిన్ అందరికీ అందేలా వైతన్య పరచాలని అన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారిణి డా.కె.విజయలక్ష్మి , డీసీఎంఓ డా.రమారెడ్డి, జిల్లా మలేరియా అధికారి వై.మణి ,డీ ఎల్ ఓ & డీ టీ సీ ఓ ,ఎస్ సీ డీ ప్రోగ్రాం అధికారి ,ఇతర అధికారులు, పీ హెచ్ సీ, యు పీ హెచ్ సీ వైద్యాధికారులు పాల్గొన్నారు.

20వ తేదీ వరకు సికింద్రాబాద్-గుంటూరు-సికింద్రాబాద్ ఇంటర్‌సిటీ రైళ్లు రద్దు

అమరావతి: నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా కాజీపేట మార్గంలో రాకపోకలు సాగించే సికింద్రాబాద్-గుంటూరు-సికింద్రాబాద్ ఇంటర్‌సిటీ రైళ్లని రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారి వెల్లడించారు. నెంబరు. 12705 గుంటూరు %--%- సికింద్రాబాద్, నెంబరు. 12706 సికింద్రాబాద్ %--% గుంటూరు రైళ్లని ఈ నెల 8 నుంచి 20వ తేదీ వరకు రద్దు చేస్తున్నామన్నారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదుగా నాలుగు ప్రత్యేక రైళ్లని నడపనున్నట్లు డివిజనల్ రైల్వే అధికారి తెలిపారు.నెంబరు. 07153 నరసపూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే రైలు ఈనెల 9, 11 తేదీల్లో మధ్యాహ్నం 3.10కి బయలుదేరి రాత్రి 7.50కి గుంటూరు చేరుకొంటుందని వివరించారు. నెంబరు.07154 యశ్వంతపూర్ నుంచి నరసపూర్ వెళ్లే రైలు

(మిగతా 2లో)

ప్రజా పోరు యాత్ర ను విజయవంతం చేద్దాం

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పోరు యాత్ర గిరిజన ప్రాంతాల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విజయవంతం చేయాలని బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు పిలుపునిచ్చారు,

అల్లూరి జిల్లా, ముంచంగి పుట్టు : బీజేపీ ముంచంగి పుట్టు మండల అధ్యక్షులు వంతల లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ బీజేపీ ప్రజా పోరు యాత్ర ను విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ అధ్యర్యంలో ప్రజా పోరు అన్ని నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు, సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 02 వరకు ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు, కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కోరారు, ఈ యాత్ర కు బీజేపీ రాష్ట్ర, జాతీయ నేతలు పాల్గొంటారని తెలిపారు, ఈ కార్యక్రమం లో యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పాంగి

(మిగతా 2లో)

ఆర్ఇసీఎస్‌కు రూ. 10 వేలు జరిమానా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆర్టీఐ దరఖాస్తుదారునికి నిర్దేశిత గడువులోగా సమాచారం అందించని కశింకోట గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (ఆర్ఇసీఎస్)కు రాష్ట్ర సమాచార కమిషన్ రూ. 10 వేలు జరిమానా విధించింది. తక్షణం ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు 30 రోజుల్లోగా చెల్లించి బాధ్యులైన ఆర్టీఐ ప్రజా సమాచార అధికారి (పీఐవో) జీతంలో కోత విధించాలని, ఆర్టీఐ చట్టంను ఖాతరు చేయకపోవడం, అమలుపట్ల బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం వ్యవహరించిన ఆయన ఉద్యోగ సర్వీసు రిజిస్టర్‌లో 'రెడ్ మార్క్'గా నమోదు చేయాలని తీర్పులో కమిషన్ పేర్కొంది. సంచలనం కల్గించిన ఈ కేసు వివరాలు ... ఆర్ఇసీఎస్ ఆర్టీఐ చట్టం సెక్షన్ 4 (1) (బి)లోని 17 అంశాలకు సంబంధించిన ఉద్యోగుల విధులు, బాధ్యతలు, నిర్వహణ నియమావళి, ప్రజలపై ప్రభావం చూపే నిర్ణయ ప్రక్రియకు అనుసరించు పద్ధతులు, జవాబుదారీతనంకు ఉన్న మార్గాలు, సంస్థ అధీనంలో వున్న పత్రాల పట్టిక, డాక్యుమెంట్లు విధాన రూపకల్పన, అమలు ప్రక్రియ, ప్రజాప్రతినిధులతో సంప్రదింపులకు లేదా ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించడానికి చేసిన ఏర్పాట్లు, అధికారులు, ఉద్యోగుల వివరాలు- జీతభత్యాలు, రాయితీల సమాచారం, బడ్జెట్లు, ప్రణాళికలు, వ్యయాలు, పంపిణీ చేసిన నిధులు, సబ్సిడీలు అమలు చేయు పద్ధతి, కేటాయించిన సొమ్ము, లబ్ధిదారుల సమాచారం, సంస్థ పొందిన యాంత్రీలు, పర్మిట్లు, సంస్థ అధీనంలో ఉన్న సమాచారం, పొరులు సమాచారం పొందడానికి కల్పించిన సదుపాయాలు మొదలగు సమాచారాన్ని కోరుతూ ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త, రాష్ట్ర ప్రభుత్వ అవార్డుగ్రహీత కాంట్రేగుల వెంకటరమణ 2020 జూన్, ఆగస్టులలో ఆర్టీఐ చట్టం సెక్షన్ 6 (1) దరఖాస్తు, మొదటి అప్పీలు చేశారు. రెండేళ్లు కావస్తున్నా రెండు దరఖాస్తులకు ఆర్ఇసీఎస్ స్పందించకపోవడంతో దరఖాస్తుదారు సమాచార కమిషన్‌ను 2020 సెప్టెంబర్‌లో ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో గతేడాది నవంబర్ 11, 29, ఈ ఏడాది ఫిబ్రవరి 18, ఆగస్టు 18 తేదీల్లో కేసు (నెం. 8413/ఎస్ఐసీ/యుహెచ్‌పీఆర్/2020) విచారణ జరిగింది. సకాలంలో దరఖాస్తుదారునికి సమాచారం ఇవ్వలేక పోయామని, క్రమించాలని సమాచారం ఇవ్వడానికి ఆర్ఇసీఎస్ పీఐవో, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బోజంకి వేంకటేశ్వరరావు, మొదటి అప్పీలేట్ అధికారి, ఎండీ ఎం.వి.వెంకట రామకృష్ణంరాజులు 2021 నవంబర్ 29 నాటి విచారణలో కొంత గడువు కోరారు. దీనికి కూడా స్పందించకపోవడాన్ని సమాచార

(మిగతా 2లో)

నీట్ ఫలితాల్లో ఆకాష్ బైజుస్ విద్యార్థుల ప్రభంజనం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బైజాగ్‌లోని ఆకాష్ బైజూస్ విద్యార్థులు మలిసెట్టి ధీరజ్ మరియు జై మహేశ్వరి ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ప్రవేశ పరీక్ష (NEET) అండర్ గ్రాడ్యుయేట్ 2022 ఫలితాల్లో వరుసగా AIR 117 మరియు AIR 331 ని సాధించడం ద్వారా సంస్థకు గర్వకారణంగా నిలిచారు. ప్రపంచంలోనే అత్యంత కష్టతరమైన ప్రవేశ పరీక్షగా పరిగణించబడే నీట్‌ని ఛేదించడానికి రెండు సంవత్సరాల తరగతి గది కార్యక్రమంలో మలిసెట్టి మరియు జై ఆకాష్ బైజూస్‌లో చేరారు. "ఆకాష్ బైజూస్ మాకు రెండింటికీ సహాయం చేసినందుకు మేము కృతజ్ఞులం. కానీ ఆకాష్ బైజూస్ నుండి కంటెంట్ మరియు కోచింగ్ కోసం, మేము తక్కువ వ్యవధిలో వివిధ సబ్జెక్టులలో అనేక భావనలను గ్రహించలేము, "అని వారు చెప్పారు.

ఇద్దరు విద్యార్థులను అభినందిస్తూ, ఆకాష్ బైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆకాష్ చౌదరి మాట్లాడుతూ, "మలిసెట్టి మరియు జై వారి ఆదర్శప్రాయమైన ఫీట్ కోసం మేము అభినందిస్తున్నాము. దేశవ్యాప్తంగా మొత్తం 18 లక్షల మంది విద్యార్థులు నీట్ 2022కి హాజరయ్యారు. వారి ఘనత వారి కృషి మరియు అంకితభావంతో పాటు వారి తల్లిదండ్రుల మద్దతును తెలియజేస్తుంది. అతని భవిష్యత్ ప్రయత్నాలకు మేము శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. "

"మా విద్యార్థులకు ఎల్లవుర్రూ అందుబాటులో ఉండేలా మేము మా డిజిటల్ ఉనికిని పెంచాము. మేము స్టడీ మెటీరియల్స్ మరియు క్వశ్చన్ బ్యాంకులను ఆన్‌లైన్‌లో యాక్సెస్ చేసేలా చేసాము.

భారతదేశంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలలో అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ (MBBS), డెంటల్ (BDS) మరియు ఆయుష్ (BAMS, BUMS, BHMS, మొదలైనవి) కోర్సులను అభ్యసించాలనుకునే విద్యార్థులకు అర్హత పరీక్షగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏటా నీట్ నిర్వహిస్తుంది.

లోన్ యాప్స్ ఆగడాలపై జగన్ సీరియస్

ఏపీలోని రాజమండ్రిలో లోన్ యాప్ వేధింపులకు దంపతులు బలయ్యారు. లోన్ తీసుకుని తిరిగి కట్టలేకపోవడంతో వేధింపులు మొదలయ్యాయి. ఇవి తట్టుకోలేక భార్యాభర్తలు చనిపోయారు. దీంతో వారి ఇద్దరు సంతానం అనాథలయ్యాయి. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది.

రాజమండ్రిలో లోన్ యాప్స్ ఆగడాల ఘటనపై సీఎం జగన్ ఇవాళ స్పందించారు. ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు అనాథలు కావడంపై జగన్ సమీక్షించారు. ఆ చిన్నారులకు ఇద్దరికీ ఐదేసి లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల ఆర్థికసాయం అందించాలని అధికారుల్ని ఆదేశించారు. చిన్నారుల సంరక్షణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. అదే సమయంలో లోన్ యాప్ ఆగడాలపై ప్రభుత్వం సీరియస్ అయింది. రిజర్వుబ్యాంక్ అనుమతి లేని యాప్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని జగన్ ఆదేశాలు ఇచ్చారు. దీంతో అధికారులు ఈ వ్యవహారంపై దృష్టిసారించారు.

రాష్ట్రంలో ఇప్పటికే లోన్ యాప్స్ ఆగడాల కారణంలో ఎంతో మంది బలవుతున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో లోన్ యాప్స్ నిర్వాహకులు ఏకంగా మంత్రులు, మాజీ మంత్రులనే బెదిరించే స్థాయికి వచ్చేశారు.

గతంలో మంత్రి కాకాణితో పాటు మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ను ఇలాగే బెదిరించిన ఘటనపై పోలీసులు స్పందించి అప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు. కానీ సాధారణ ప్రజలు పడుతున్న ఇబ్బందులపై మాత్రం ప్రభుత్వం స్పందించడం లేదనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం జగన్ ఇవాళ కఠిన చర్యలకు ఆదేశించారు.

నిర్మాణపు పనులు ఆగిపోతే కాంట్రాక్టర్ల తొలగింపు

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఏజెన్సీలో భవన నిర్మాణపు పనులు మధ్యలో నిలుపుదల చేసిన కాంట్రాక్టర్లను తొలగించి వేరే కాంట్రాక్టర్కు పనులు అప్పగించాలని ఐటిడిఏ పి.ఓ. రోణంకి గోపాల కృష్ణ ఆదేశించారు . గ్రామ సభ తీర్మానం చేసి కాంట్రాక్టరును తొలగించాలన్నారు . గురువారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పెదబయలు , ముంచింగ్ పుట్టు మండలాల పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు , గ్రామ సర్పంచులు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో రైతు భరోసా కేంద్రాలు , గ్రామ సచివాలయాలు , హెల్త్ క్లినిక్ లు , డిజిటల్ లైబ్రెరీల పనుల పురోగతిపై సచివాలయాల వారీగా సమీక్షించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్లకు చెల్లించి వలసిన బిల్లులు రెండు , మూడు రోజుల్లో కాంట్రాక్టర్లకు చెల్లించడం జరుగుతుందన్నారు . ఈ మేరకు ఎఫ్ ఓలు జనరేట్ చేయడం జరిగిందన్నారు . బిల్లులు తీసుకుని పనులు చేయకపోతే అటువంటి కాంట్రాక్టర్లను హిట్‌లిస్టులో పెట్టి భవిష్యత్తులో కాంట్రాక్టు పనులు చేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు . రైతు భరోసా కేంద్రాలు , గ్రామ సచివాలయాలను డిసెంబరు నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు హామీ ఇచ్చారు . ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయడానికి ఎంపిడి ఓలు చొరవ చూపాలన్నారు . సర్పంచులు మురుగ్గా ఉండి పనులు పూర్తి చేయించాలని సూచించారు . భవన నిర్మాణాలకు సిమెంటు కొరత లేదన్నారు . పెదబయలు మండలం మారుమూల గిరిజన గ్రామాలైనటువంటి ఇంజరి , జామిగూడ గ్రామాల్లో ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేసామని చెప్పారు . నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేయాలన్నారు . తుదిస్థాయి నిర్మాణాలు పూర్తి దశలో ఉన్న భవనాలను పూర్తి చేసి అప్పగించాలని చెప్పారు.

ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ 22 ఇ కొండయ్య పడాల్ పెదబయలు , ముంచంగిపుట్టు మండలాల ఎంపిడి ఓలు , ఇంజనీరింగ్ అధికారులు . ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శుక్రవారం 9-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
భాద్రపద మాసం

తిథి : శు. చతుర్దశి రా. 06.10
నక్షత్రం : ధనిష్ఠ ఉ. 11.36
వర్జ్యం : సా. 06.12 ల 07.40 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

పాడేరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి

పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లాలో మావోయిస్టులు పెట్టిన భారీ డంపును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు . వీటిలో మావోయిస్టుల విప్లవ సాహిత్యాలు , గన్ పౌడర్ , సిల్వర్ రాడ్లు ... తదితర 21 రకాల వస్తువులు ఉన్నట్లు గుర్తించారు . డంపు మొత్తం పెదబయలు , కోరుకొండ , గాలికొండ ప్రాంతాలకు చెందిన మావోయిస్టులదిగా గుర్తించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు . ముందస్తు సమాచారంతో సిఆర్‌పిఎఫ్ దళాల సాయంతో డంపు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెలెన్స్ అనురాగ్యం న్యూఢిల్లీ వారి నుండి అవార్డు అందుకున్న పంతుల లలిత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా విశాఖపట్నం జిల్లాలో పాలక్ స్కూల్లో 6 సంవత్సరాలు మరియు లిటిల్ ఏంజిల్స్ స్కూల్లో 26 సంవత్సరాలు పనిచేసి జిల్లా స్థాయిలో ప్రభుత్వం వారి నుండి, లయన్స్ క్లబ్ వారి నుండి, బిజెపి మహిళా విభాగం నుండి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్స్ అవార్డులు అందుకున్న పంతుల లలిత ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్స్(న్యూఢిల్లీ) వారి విశాఖపట్నం చాప్టర్‌లో గౌరవనీయ అధ్యాపకురాలిగా ఉచిత శిక్షణ యిస్తూ అంకిత భావంతో సేవ చేస్తున్నందుకు గోదావరి రచయితల సంఘం (గో.ర.సం), రాజమహేంద్రవరం వారి నుండి గో.ర.సం. ఆచార్య పురస్కారం అంకర్దూల వేదికగా గోదావరి రచయితల సంఘం అధ్యక్షుడు యస్. రాజేష్ గారి నుండి మరియు నేషనల్ యాక్టివ్ టీచర్స్ అవార్డు- సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెలెన్స్ అనురాగ్యం-న్యూ ఢిల్లీ వారి నుండి సెప్టెంబర్ 5 న అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె బంధువులు, స్నేహితులు, తోటి అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానము చేసిన శంకర్ ఫౌండేషన్ సీఈఓ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈరోజు అంతర్జాతీయ అక్షరాస్య తా దినోత్స వం సందర్భ ముగా పురుషోత్తపురం లో వున్న బాలాజి హై ఫీల్డ్స్ స్కూ ల్ ప్రిన్సి పాల్ ఎమ్. మదన మాల గారు ఎనిమిదవ తరగతి, తొమ్మి దవ తరగతి, పదవ తరగతి విద్యార్థులకు ఆరోగ్యవంతమైన కంటి సంరక్షణ పై వ్యాసరచన పోటీలు నిర్వ హించారు . ఈ పోటీలో రెండు వందల మంది విద్యా ర్థులు పాల్గొన్నారు. తరగతి నుండి ప్రథమ , ద్వి తీయ , తృతీయ స్థానం విద్యా ర్థులను గుర్తించారు .

బాలాజి హై ఫీల్డ్స్ స్కూల్ కు ముఖ్య అతిథిగా విచ్చే సిన శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పి టల్ అండ్ ఇన్స్టిట్యూట్, నాయుడుతోట విశాఖపట్నం మేనేజింగ్ ట్రస్టీ & గ్రూప్ సీఈఓ శ్రీమతి కే.బి.న్. మణిమాల ప్రసంగిస్తూ విద్యా ర్థులలోని ప్రతిభను కొనియాడుతు ఉత్తమ పొరులుగా ఎదగాలని ఆకాక్షించారు. తొమ్మి ది మంది విజేతలకు శ్రీమతి మణిమాల బహుమతులు ప్రదానము చేసారు .

విజేతల వివరాలు వరుసగా : ఎనిమిదవ తరగతి నుండి ప్రథమ స్థానము లో కరణం సుప్రీత శ్రీ , ద్వి తీయ స్థానము లో షేక్ అస్మా , , తృతీయ స్థానం లో కుషి సెరెవల్. తొమ్మి దవ తరగతి నుండి ప్రథమ స్థానము లో మల్లిపుడ్ రవీణ్య సాయి, ద్వి తీయ స్థానము లో పెనుమతిచ లహరి , తృతీయ స్థానం లో ఇరుకువర్జుల అమూల్య. . పదవ తరగతి నుండి ప్రథమ స్థానము లో దున్న పాయల్ , ద్వి తీయ స్థానము లో మధు హాసిని , తృతీయ స్థానం లో రొక్కం జ్యో త్స్నా జెనియా గెలుపొందారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ప్రపంచంలో ఐదో ఆర్థిక శక్తిగా భారత్

అవతరించడం సాధారణమైన ఘనత కాదు

కుటుంబాలకు కుళాయి నీళ్లు అందుతున్నాయన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రూ.2లక్షల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామన్నారు.

ఇటీవల నర్వేల్లో గుజరాత్ కు త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు అంత సులువేం కాదంటూ అభిప్రాయాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ కన్నా ఆప్ నుంచే గట్టి పోటీ ఎదురవబోతోందని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మూడు రోజుల క్రితమే సూరత్ లో పర్యటించినప్పుడు అక్కడి ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. సర్వేలన్నీ వ్యతిరేకంగా వస్తుండటంతో మోడీ దృష్టిసారించారని, అందుకే సూరత్ లో మెడికల్ క్యాంప్ ను ప్రారంభించారని ఆప్ నేతలు విమర్శిస్తున్నారు.

ఢిల్లీలో రాష్ట్రపతి భవన్-ఇండియా గేట్ మధ్య ఉండే కర్తవ్య పథ్ మార్చాని ప్రధాని మోదీ ప్రారంభించారు. సెంట్రల్ విస్తా పునర్నిర్మాణంలో భాగంగా రాజ్ పథ్ పేరు మార్చి అభివృద్ధి చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన నేతాజి సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని కూడా మోడీ ఆవిష్కరించారు.

ఉక్కు శాఖ మంత్రితో జీవీఎల్ భేటీ

మరియ ప్రతికూల మార్కెట్ పరిస్థితుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటోందని జీవీఎల్ పేర్కొన్నారు. బలమైన, శక్తివంతమైన, లాభదాయకమైన విశాఖ ఉక్కు... ఏపీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూల స్థంభం వంటిదని పేర్కొన్న జీవీఎల్,, స్టీల్ ప్లాంట్ యొక్క సమర్థవంతమైన మరియు విజయవంతమైన నిర్వహణకు జాతీయ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

ఉక్కుశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో తను భేటీపై సంతృప్తి వ్యక్తం చేసిన జీవీఎల్.. పార్కింగ్ క్యాపిటల్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ముడిసరుకును మంత్రిత్వ శాఖ ముందస్తుగా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. విశాఖ ఉక్కు, తన సామర్థ్య వినియోగాన్ని పెంచుకునేందుకు ఈ వెసులుబాటు సహాయ పడుతుందని మంత్రి అభిప్రాయపడినట్లు ఆయన తెలిపారు.

కర్నాటకలో హిజాబ్ నిషేధంపై సుప్రీం విచారణ

తప్పనిసరి మతపరమైన ఆచారం కాదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ సహేతుకమైన పరిమితులకు లోబడి ఉంటుందని హైకోర్టు పేర్కొంది. ముస్లిం విద్యార్థినులు క్యాంపస్‌లో హిజాబ్‌లు ధరించడాన్ని నిషేధిస్తూ కర్ణాటక ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు.

'యంత్రసేవ' పరికరాలు రైతులకు అందుబాటులో ఉండాలి

మహిళల్లో ఆర్థిక స్వావలంబన జరుగుతుందన్న సీఎం. అమూల్, అలానా లాంటి కంపెనీలతో భాగస్వామ్యం వల్ల లబ్దిదారులైన మహిళలకు ఆర్థికంగా ప్రయోజనం పొందేలా చూడాలన్న సీఎం.

అమూల్ పాలసేకరణపైనా సీఎం సమీక్ష: 2,34,548 మహిళా రైతుల నుంచి అమూల్ పాల సేకరణ. ఇప్పటివరకూ 419.51 లక్షల లీటర్ల పాల సేకరణ. పాలసేకరణ వల్ల ఇప్పటివరకూ రూ.179.65 కోట్ల చెల్లింపు, రైతులకు అదనంగా రూ.20.66కోట్ల లబ్ది. అమూల్ ప్రాజెక్టు వల్ల ఇతర డెయిరీలు పాల సేకరణ ధరలు పెంచాల్సిన పరిస్థితి. ఆయా డైరీలు ధరలు పెంచడంవల్ల రాష్ట్రంలో రైతులకు అదనంగా రూ.2,020.46 కోట్ల లబ్ది. వచ్చే రెండు నెలల్లో మరో 1,359 గ్రామాలకు విస్తరించనున్న అమూల్ పాలసేకరణ అమూల్‌తో ప్రాజెక్టు ద్వారా ప్రతిరోజూ 1.03 లక్షల లీటర్ల పాలసేకరణ. చిత్తూరు డెయిరీని విలైనంత త్వరగా పునరుద్ధరించాలని సీఎం ఆదేశం. ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ ప్రగతిని సమీక్షించిన సీఎం. ఫేజ్-1లో చేపట్టిన జువ్వలదిన్నె, మచిలీపట్నం, నిజాంపట్నం పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయన్న అధికారులు.

ధాన్యం సేకరణపై సీఎం సమీక్ష : మిల్లర్ల పాత్రను పూర్తిగా తీసివేసేలా, పారదర్శకంగా జరిగేలా, రైతుల ప్రయోజనాలకు ఏ దశలోనూ భంగం రాకుండా ధాన్యం సేకరణ చేయాలని ఇప్పటికే సీఎం ఆదేశాలు. సీఎం ఆదేశాల నేపథ్యంలో పలు విధానాలకు కసరత్తు చేసిన పౌరసరఫరాల శాఖ. వీటిని సీఎంకు వివరించిన అధికారులు. దీనికోసం విధి విధానాలు రూపొందించిన పౌరసరఫరాల సంస్థ. ధాన్యం సేకరణలో భాగస్వామ్యం కానున్న వాలంటీర్లు. వారి సేవలను వినియోగించుకున్నందుకు ఇన్సెంటివ్‌లు. ఎస్ఓపీలను పకడ్బందీగా తయారు చేయాలన్న సీఎం.

ఈ సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, పశుసంవర్ధక, పాడిపరిశ్రామాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, సీఎస్ సమీర్ శర్మ, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

20వ తేదీ వరకు సికింద్రాబాద్-గుంటూరు-సికింద్రాబాద్ ఇంటర్‌సిటీ రైళ్లు రద్దు

ఈనెల 10, 12 తేదీల్లో మధ్యాహ్నం 3.50కి బయలుదేరి మరునటి రోజు ఉదయం 3.35కి గుంటూరుకు చేరుకుంటుందన్నారు.

ప్రజా పోరు యాత్ర ను విజయవంతం చేద్దాం

మత్స్య కొండ బాబు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాంగి రామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రెయ్యాలా మత్య రాజు, వాంతినిధ సత్యనారాయణ, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు వనుగు కర్రి బాబు, ఆర్. మత్యరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐసీఎస్‌కు రూ. 10 వేలు జరిమానా

కమిషన్ తీర్పుంగా పరిగణించింది. ఆర్టిఐ చట్టం లక్ష్యాలకు పీఐవో, అప్పీలేట్ అధికారి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం సహేతుకం కాదంటూ ... ఇలాగైతే పారదర్శకత, జవాబుదారీతనం ఎక్కడుంటుందంటూ రాష్ట్ర సమాచార కమిషనర్ యు.హరిప్రసాదిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆర్టిఐ చట్టం దరఖాస్తు దాఖలు చేసిన నాటి పీఐవో బోజంకి వెంకటేశ్వరరావుకు రూ. 10 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ మొత్తాన్ని 30 రోజుల్లోగా ప్రభుత్వ ఖజానాకు చెల్లించి పీఐవో జీతం నుంచి మినహాయించాలని, ఆర్టిఐ చట్టంను ఖాతరు చేయకుండా అమలుపట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఆయన

ఉద్యోగ సర్వీసు రిజిస్ట్రర్‌లో 'రెడ్ మార్క్'గా నమోదు చేయాలని తీర్పులో కమిషన్ పేర్కొంది. ఇదిలా ఉండగా ఆర్టిఐ చట్టం నోటిఫికేషన్ వెలువడిన 2005 జూన్ 15 నుంచి 120 రోజుల్లోగా ప్రతి ప్రభుత్వ శాఖ, పబ్లిక్ రంగ సంస్థ చట్టంలోని సెక్షన్ 4 (1) (బి) రూపొందించాలని, అయితే 17 ఏళ్లు దరాకూ ఆదీ సమాచార కమిషన్ తీర్పులో స్వచ్ఛందంగా వెల్లడిరచాల్సిన ఆర్టిఐ సెక్షన్ 4 (1) (బి)ను ఆర్ఇసిఎస్ రూపొందించకపోవడం సిగ్గుచేటని ఆర్టిఐ ఉద్యమకర్త కాంబ్రేగుల వెంకటరమణ విమర్శించారు. ఈ తీర్పును ప్రతి ప్రభుత్వ శాఖ గుర్తించి ఆర్టిఐ చట్టం సెక్షన్ (1) (బి)ను దరఖాస్తుతో సంబంధం లేకుండా స్వచ్ఛందంగా ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

67 శాతం మంది రైతులు ఇకైవైసిలో నమోదు

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో 67 శాతం మంది రైతులు ఇకైవైసిలో నమోదు చేయించుకున్నారు జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్టు పాల్ తెలిపారు. ఈ మేరకు గురు వారం ఒక ప్రకటన జారీ చేశారు. జిల్లాలో 1,19,127 మంది రైతులు ఇకైవైసిలో నమోదు కావలసి ఉండగా 79,920 మంది రైతులు నమోదు అయ్యారని చెప్పారు.

ఆత్మహత్యల నివారణ పై అవగాహన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 10వ తేదీన ఆత్మహత్య నివారణ దినోత్సవం పురస్కరించుకొని అనకాపల్లి డి.ఎస్.పి సునీల్ నేతృత్వంలో అనకాపల్లి పట్టణ పోలీసులు ఆత్మహత్య నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా అనకాపల్లి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే సందర్భంగా అనకాపల్లి టౌన్ స్టేషన్ ఎస్ఐ రమేష్ , ఏఎస్ఐ మణి కాలేజి విద్యార్థులకు సూసైడ్ ప్రివెన్షన్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జీవితం అనేది తిరిగిరానిదని, అర్థాంతరంగా జీవితాలను ముగించుకొని తల్లిదండ్రులకు శో కం కలిగించడం తగదన్నారు. ఆత్మహత్యలు వద్దు బ్రతకడం ముద్దు అని విద్యార్థులకు వివరించారు అనంతరం విద్యార్థులకు సూసైడ్ నివారణ యొక్క ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు

విశాఖ సమాచారమ్

శుక్రవారం 9-9-2022

కష్టజీవికి నిబ్బరమేది?

గతంలో ఎన్నడూ లేనంత రికార్డు స్థాయిలో 2021లో బలవన్మరణాలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది 1.64 లక్షల మంది ఆత్మహత్యకు పాల్పడినట్లు జాతీయ నేరాల నమోదు సంస్థ (ఎన్‌సిఆర్‌బి) పేర్కొంది. ప్రతి లక్ష మందికి ఆత్మహత్యల రేటు ఇప్పటి వరకు అత్యధికంగా 2010లో 11.3గా నమోదు కాగా 2021లో ఇది 12కు ఎగబాకింది. గృహ సమస్యలు (33.2 శాతం), ఆనారోగ్య సమస్యలు (18.6 శాతం) ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే బలవన్మరణాలకు పాల్పడినవారిలో అత్యధికులు రోజువారీ కూలీలు (25.6 శాతం), గృహిణులు (14.1 శాతం) కావడం గమనార్హం. జీవనోపాధులు మృగ్యమైపోయి..బతుకుజీవుడా అంటూ వలస వెళ్లే కొవిడ్ మహమ్మారి కారణంగా వెళ్లిన చోట పనిలేక..ఉన్నచోటుకు తిరిగి రాలేక దారిమధ్యలోనే దినసరి కూలీకి నూరేళ్లు నిండడం విషాదకరం. ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా నినాదాల మాటున నిబ్బరం కోల్పోతున్న నిరుపేదల నిజజీవితాల దుర్భర స్థితికి ఎన్‌సిఆర్‌బి గణాంకాలు అద్దం పడుతున్నాయి. ముతక బియ్యాన్ని ప్రజలకు విదిల్చి 'ఆత్మ నిర్భర్ భారత్' ఆర్థిక ఉద్దీపన ప్యాకేజి నిధులన్నీ కార్పొరేట్ మిత్రుల గల్లా పెట్టెల్లోకి చేరిపోవడంతో పేదలంతా నిస్వారపోయారు.

దేశంలో హింసా ప్రవృత్తి తీవ్రత అధికంగా ఉండే నేరాల సంఖ్య కూడా బాగా పెరిగిపోయినట్లు ఎన్‌సిఆర్‌బి నివేదించింది. అత్యాచారం, కిడ్నాప్, పిల్లలపై అఘాయిత్యాలు, దోపిడీలు, హత్యలు వంటి క్రూరమైన నేరాల నమోదు 2021లో గణనీయంగా పెరిగాయి. స్థూల నేరాల రేటు (ప్రతి లక్ష మంది జనాభాకు) 2020లో 487.8 ఉండగా.. 2021లో 445.9కి తగ్గినట్టు ఎన్‌సిఆర్‌బి పేర్కొంది. వాస్తవానికి గతంతో పోలిస్తే 2020లో నేరాలు తగ్గుముఖం పట్టినట్టు గణాంకాల్లో వెల్లడిం చారు. అప్పటికీ, ఇప్ప టికీ నేరాల నమోదులో తగ్గుదల కనిపించడానికి కొవిడ్ ఆంక్షలు, లాక్‌డౌన్ పర్యవసానాలతో కేసుల నమోదుకు వీలులేకపోవడమే ప్రధాన కారణం. మహమ్మారి ఆంక్షల వల్ల నమోదుకు నోచుకొని నేరాలెన్నో. ఈ కాలంలోనే గృహ హింస బాగా పెరిగిందన్న సంగతి ఎన్‌సిఆర్‌బితో పాటు అనేక సర్వేల్లో తేలింది.

2021లో క్రూర నేరాల సంఖ్య కొవిడ్ ముందు స్థితికి ఎగబాకడం ఆందోళనకర పరిణామం. మహిళలపై 'భర్త లేదా అతని బంధువుల క్రూరత్వం' సంబంధిత నేరాలు 2019లో 30.9 శాతంగా ఉండగా, అది 2020లో 30.2కు తగ్గినట్లు నమోదు కాగా 2021లో ఈ నేరాల శాతం 31.8కి పెరిగాయి. ప్యూడల్ వ్యవస్థ అవశేషాల్లో ప్రధాన సమస్యమైన గృహ హింస 5జి రోజుల్లోనూ పెను సవాలుగానే మిగిలిపోవడం మహిళల పట్ల పాలకుల వివక్షాపూరిత విధానాలకు నిదర్శనం. హింసాత్మక నేరాలు గతంతో పోలిస్తే గణనీయంగా పెరిగినా ఛార్జిషీట్లు దాఖలు చేయడంలో దర్యాప్తు సంస్థలు తీవ్ర అలక్ష్యం వహిస్తున్నాయి. 2020లో ఛార్జిషీట్లు దాఖలు రేటు 75.8 శాతంగా ఉండగా 2021లో అది 72.3 శాతంగా మాత్రమే నమోదైంది. దీనివల్ల నేర నిర్ధారణ రేటు కూడా 59.2 శాతం (2020లో) నుంచి 57 శాతానికి పడిపోయింది. హింసాత్మక నేరాల పట్ల పాలనా వ్యవస్థ నిర్లిప్తతను ఇది ఎత్తిచూపుతోంది. రాష్ట్రాలవారీగా చూసినప్పుడు ప్రతి లక్ష జనాభాకు అస్సాంలో 76.6 గాను, ఢిల్లీలో 57 గాను, పశ్చిమ బెంగాల్‌లో 48.7గా ఉంది. సైబర్ నేరాలు కూడా ఈ కాలంలో 5.9 శాతానికి ఎగబాకడం డిజిటలీకరణ పర్యవసానాల ప్రమాదాన్ని సూచిస్తోంది. మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా పెరగడం డిజిటల్ అక్షరాస్యత అవశ్యకతను, ఆర్థిక మోసాలను నివారించేందుకు కఠిన చట్టాల రూపకల్పన, మౌలిక సదుపాయాల విస్తృతి అవసరాలను తెలియజేస్తోంది. తక్కువ నేరాల నమోదుతో కేరళ మరో మారు సురక్షిత నివాసయోగ్యమైన రాష్ట్రంగా ఆదర్శంగా నిలిచింది. మన రాష్ట్రంలో తీవ్ర నేరాల సంఖ్య నమోదు తగ్గినా..ఆత్మహత్యల విషయంలో దేశంలోనే మూడో స్థానంలో నిలవడం ఆందోళన కలిగించే పరిణామం.

నిరుపేదల ఆత్మస్థైర్యాన్ని పెంచాలంటే వారి కనీసావసరాలు తీరే విధంగా ఆదాయం లభించాలి. ఆ మేరకు వారికి ఉపాధి కల్పించాలి. లేదా ఇంకొన్నాళ్లపాటు కనీసం ఆహార పదార్థాలనైనా ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలి. కార్పొరేట్లు కొమ్ముకాస్తున్న కేంద్ర సర్కారు మెడలు వంచి సాధించుకునేలా ప్రజా ఉద్యమాలు సాగించాలి. పోరాడి మనుగడ సాగించడమే మార్గమని సామాన్యులు భావించేలా యావత్ సమాజమూ వారికి అండగా నిలవాలి.

కర్ణవానిపాలెం ప్రాథమిక పాఠశాలలో నాడు నేడు

గాజువాక, (విశాఖ సమాచారమ్): నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు.గాజువాక జీవీఎంసీ 76 వార్డ్ కార్పొరేటర్ గంధం శ్రీను ఆధ్వర్యంలో కర్ణవాని పాలెం హైస్కూలులో 15 లక్షల రూపాయలు వ్యయంతో చేపట్టనున్న మరమ్మత్తు పనులకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక బీజేపీ కన్వినర్ కర్రం రెడ్డి సర్పింగారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయి అని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు.అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోదీ టీచర్స్ డే సందర్భంగా పీఎం శ్రీ యోజన అనే పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలో ఉన్న సుమారు 14,500 స్కూల్స్ లో అభివృద్ధి కి, కంప్యూటర్స్ కి, క్రీడలకు,27వేల 360 కోట్ల రూపాయలు కేటాయించారని నిన్ననే కేంద్ర కేబినెట్ కూడ ఆమోదించిందని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాడు నేడు ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడం ఆనందదాయకం అని అన్నారు.అనంతరం విద్యార్థులకు యూనిఫారం అందజేసారు.

ఈ కార్యక్రమం లో హెచ్‌ఎం రాంబాయి సెక్రటరీ తనూజ, కొండయ్య, కోత వెంకటరావు, బోర భాస్కరావు, సన్యాసి నాయుడు, గ్రామ కమిటీ పెద్దలు సిరసపల్లి అప్పారావు, నాయుడు, జీవీఎంసీ డి.ఈ, ఏ. ఈ , మరియు స్కూల్ ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్న సమారాధన ప్రారంభించిన ముత్యాల సతీష్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం కొత్తూరు మేజర్ పంచాయతీలో గల ఎస్టీవోస్ కాలనీలో ఎస్టీవోస్ యూత్ వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త ఎం ఎ ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు కుమారుడు ముత్యాల సతీష్ విచ్చేశారు. ఆయనకు ఎస్టీవోస్ కాలనీ యూత్ సభ్యులు స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం సతీష్ చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సతీష్ మాట్లాడుతూ గణపతి నవరాత్రుల్లో అన్న సమారాధన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉన్నదని మమ్మల్ని భాగస్వాములు చేసినందుకు ఎంతో ఆనందంగా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీవోస్ కాలనీ యూత్ సభ్యులు శివ ,పరమేష్, సాగర్, గణేష్, అభినయ, విజయ్ ,రవితేజ, సిద్దు, రాజు ,రేవంత్ ,రవి ,గణేష్ ,రామకృష్ణ ,మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. పట్టణంలోని పాత ధర్మ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం దగ్గర అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముత్యాల గార్మెంట్స్ డైరెక్టర్ ముత్యాల సతీష్ విచ్చేసి స్వామి వారి దగ్గర ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని కూడా ముత్యాల సతీష్ చేతుల మీదుగా ప్రారంభించారు.

రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబును సత్కరించిన నాగ జగదీష్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు గురువారం ఉదయం అనకాపల్లి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ శాసనసమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు స్వాగతం పలికి కార్యాలయ ఆఫీస్ కి ఆహ్వానించారు. అనంతరం చినబాబును శాలువాతో సత్కరించి శ్రీనూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో 84 వ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీల బాబు ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు రాష్ట్ర టివన్టియుసి ఉపాధ్యక్షులు ధవాల విష్ణు చౌదరి రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి సూరే సతీష్ తెలుగు యువత కార్య నిర్వహణ కార్యదర్శి వేగి వెంకటరావు పట్టణ ప్రధాన కార్యదర్శి కొట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దగా కోరు ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు యువత ముందుకు రావాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర తెలుగు యువత ఇచ్చిన పిలుపుమేరకు అనకాపల్లి తెలుగుదేశం పార్లమెంటరీ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగ రణం పాదయాత్ర ను గురువారం పార్లమెంట్ కార్యాలయం నుండి నెహ్రూ చౌక్ వరకునిర్వహించారు. ముందుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు విగ్రహానికి భారీ పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం జగన్ రెడ్డి నిరుద్యోగ యువతీ యువకులను వైసీపీ అధికారంలోకి వస్తే 2.30 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో ఓట్లు దండుకొని మోసం చేశారని మెగా డీఎస్సి నిర్వహిస్తామని ప్రత్యేక హోదా వస్తే 5 లక్షల ఉద్యోగాలు వస్తాయని ఆశల పల్లకి ఎక్కించి నిండా ముంచేసారని ఫిబ్రవరి నెలలో 14వేల 461 ఉద్యోగానికి ప్రభుత్వం ప్రకటించి నేటికీ భర్తీ చేయలేదని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల 87000 ఉద్యోగాలు చంద్రబాబు నాయుడు కల్పించారని నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కృషి చేశారని అన్నారు. ఉద్యోగాలు రాని వారందరికీ ప్రతినెల సెన్షన్ 2000 రూపాయలు ఇచ్చారని దాన్ని రానీకుండా జగన్ రెడ్డి రద్దు చేశారని ఈ దగా కోరు ప్రభుత్వాన్ని సాగనంపడానికి యువత ముందుకు రావాలని చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ముందుకు తీసుకువెళ్తారని నిరుద్యోగ సమస్య నిర్మూలన చేయడానికి సిద్ధంగా ఉన్నారని చినబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పెందుర్తి ఇంచార్జ్ బండారు సత్యనారాయణ మూర్తి అనకాపల్లి ఇంచార్జ్ గోవింద సత్యనారాయణ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు చోడవరం ఇంచార్జ్ బత్తుల తాతయ్య బాబు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు తెలుగు పార్లమెంట్ అధ్యక్షుడు పిఎస్ఎన్ రాజు, పార్టీ నాయకులు మల్ల సురేంద్ర , బొడ్డేడ మురళి , బండారు అప్పలనాయుడు చింతకాయల రాజేష్ ఉగ్గిన రమణమూర్తి, బాలాజీ, షేక్ బాబర్ మల్ల గణేష్, కోట్ని రామకృష్ణ తదితరులుపాల్గొన్నారు.

ఆర్ట్ కళాశాల పరిధిలోని పీలు విభాగాలను తనిఖీ చేసిన రెక్టార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలోని పలు విభాగాలను రెక్టార్ ఆచార్య కె.సమత గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విభాగాలలో పరీక్షలు, తరగతులు జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మౌళిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. విభాగంలో ఎటువంటి సమస్యలున్నా సత్వరం తమ దృష్టికి తీసుకురావచ్చునన్నారు. నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా విశ్వవిద్యాలయం అధికారులు పనిచేస్తున్నామన్నారు.

తరగతులు సక్రమంగా నిర్వహించాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని విభాగాధిపతులకు సూచించారు. విభాగాలలో ఫ్యాన్లు, లైట్లు అవసరమైన మరమ్మత్తులు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఆర్ట్స్ కళాశాలలోనికి నూతనంగా మారిన విద్యా విభాగం విద్యార్థులతో మాట్లాడారు. రెక్టార్ వెంట విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు ఉన్నారు.

30 కేజీల లడ్డు స్వామికి సమర్పణ

గాజువాక, (విశాఖ సమాచారమ్): 87 వార్డు కాశిపాలెం గ్రామం లో వినాయక మహోత్సవాల్లో గ్రామ కమిటీ వారు ప్రోత్సాహంతో దుగ్గపు శివాజి(ఆర్బీ),దుగ్గపు రాము (సచివాలయం సీబ్బంది),వెంకటేష్ (వెంకీ),కలిసి 30 కేజీల లడ్డు, విఘ్నేశ్వరునికి లడ్డు సమర్పించారు. చుట్టు ప్రక్కల గ్రామాల్లో కాశిపాలెం వినాయకుని వద్ద ఏర్పాటు చేసిన లడ్డు నే 87 వార్డు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు,మహిళలు ఇదే పెద్ద లడ్డు గా పరిగణిలోకి తీసుకున్నారు.ఈ లడ్డు ని శనివారం సాయంత్రం 5 గంటల సమయం లో వేలం పాట వేయుటకు కమిటీ వారు నిర్ణయించారు.ఎవరైన ఈ లడ్డు వేలం పాటలో పాల్గొనవచ్చు, లడ్డు పాడుకునే ఆశక్తిగల వారు ఆ లంబోదరుని లడ్డు ప్రసాదం కుటుంబ సమేతంగా కమిటీ వారు చేతుల మీదుగా మీకు అందజేస్తారు.అనంతరం ఆ స్వామి వారి ఊరేగింపు, అనువు మహోత్సవం లో పాల్గొంటారని, తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తారని మనవి.

గవర్నర్ హరిబాబును మర్యాదపూర్వకంగా కలిసిన రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మిజోరాం రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబుని విశాఖపట్నంలోని వారి నివాసంలో డైట్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా విద్యారంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ఉన్నత విద్యలో ప్రస్తుతం చేపట్టవలసిన నూతన విధానాలు మరియు విద్యార్థుల ఉపాధి అవకాశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.

12వ వార్డులో దీపారాధన

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రులలో భాగంగా ఆరిలోవ, లీలా సుందరయ్యనగర్ లో దీపారాధన పూజా కార్యక్రమం కాలనీ సభ్యులందరు కలిసి నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు విశాఖనగర టీడీపీ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, ఉత్సవ కమిటీ సభ్యులు వీసం శ్రీనివాస్, నాగు, వేణుబాబు, సాయి, పవన్, కార్తీక్, సూర్య అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

9వ వార్డు లో గణపతి నవరాత్రులు

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ తొమ్మిదో వార్డు సింహ గిరి కాలనీలో గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు . కమిటీ ఆధ్వానం మేరకు వి .ఎమ్ .ఆర్. డి .ఏ వైర్పర్సన్, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల వెంకట్రావు , స్థానిక కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు . ఆమెతో పాటు వార్డు వైసీపీ అధ్యక్షులు మోహన్ రెడ్డి , వైకాప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక చిన బజారు, డచ్ రోడ్డు లో గురు వారం భారీ అన్న సమారాధన నిర్వహించారు.

శ్రీ వర సిద్ధి వినాయక మహోత్సవం సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మంది కి అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలిగొట్ల స్టెగ్ర శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి (శ్రీరామ్) , స్థానికులు ఎం కార్తీక్,ప్రసాద్,రామారావు, నమ్మి అశోక్, జి రాము, రవి, సాయి, తది తరులు పాల్గొన్నారు.

గ్యాస్ స్టవ్‌ను ఈజీగా ఎలా క్లీన్ చెయ్యాలి

గ్యాస్ స్టవ్ మీద వంట చేయడం ఈజీగానే ఉంటుంది. కానీ దాన్ని క్లీన్ చేసేప్పుడే కష్టంగా ఉంటుంది. మనం వంట చేసేటప్పుడు స్టవ్‌పై నూనె పడటం, దోశ పిండి అంటుకోవడం, పాలు పొంగడం మామూలే. గ్యాస్ స్టవ్‌ను రెగ్యులర్‌గా శుభ్రం చేస్తే తప్ప.. లేదంటే జిడ్డుగా, అసహ్యంగా తయారవుతుంది. దానిపై వంట చేయాడానికి మనసు ఒప్పదు. శుభ్రంగా లేని గ్యాస్ స్టవ్‌పై వంట చేస్తే ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. వర్కింగ్ ఆడవాళ్లకు... రోజూ స్టవ్ క్లీన్ చేయడానికి టైమ్ ఉండదు.. స్టవ్‌ను మూడురోజులకు ఒకసారైనా శుభ్రం చేస్తే మంచిది. స్టవ్ క్లీన్ చేయడానికి చిన్న టిప్స్ ఫాలో అయితే.. చిటికెలో అయిపోతుంది. స్టవ్‌పై ఉన్న జిడ్డు, ఇతర పదార్థాలను క్షణాల్లో శుభ్రం చేయడానికి చిన్నచిన్న చిట్కాలు సహాయపడతాయి.

నైట్‌వెనిగర్.. ఈ రోజుల్లో చాలా మంది ఇళ్లల్లో గ్లాస్ టాప్ స్టవ్‌లు వాడుతున్నారు. వీటిని క్లీన్ చేయడానికి నైట్ వెనిగర్ చాలా బాగా హెల్ప్ అవుతుంది. గ్యాస్ స్టవ్ క్లీన్ చేయడానికి రెండు కప్పుల నీటిలో, ఒక కప్పు వైట్ వెనిగర్ వేసి కలపండి. ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్లో వేయండి. స్టవ్ టాప్‌పై స్ప్రె చేసి.. మెత్తటి క్లాత్‌తో తుడవండి. వెనిగర్‌లోని యాసిడ్ గుణం, జిడ్డును వదిలిస్తుంది. మీరు ఈ లిక్విడ్‌ను ప్రతి రోజూ గ్యాస్ స్టవ్ క్లీన్ చేయడానికి ఉపయోగించవచ్చు. గ్యాస్ బర్నర్‌లను క్లీన్ చేయడానికి వైట్ వెనిగర్ వాడకూడదు. వాటిని యాపిల్ సైడర్ వెనిగర్‌తో శుభ్రం చేస్తే మిలమిల మెరుస్తాయి.

హైడ్రోజన్ పెరాక్సైడ్, బేకింగ్ సోడా.. మీ ఇంట్లో హైడ్రోజన్ పెరాక్సైడ్, బేకింగ్ సోడా ఉండే.. గ్యాస్ స్టవ్‌ను తళతళలాడించవచ్చు. దీనికోసం.. స్టవ్ టాప్‌పై బేకింగ్ సోడా చల్లాలి, దాని మీద హైడ్రోజన్ పెరాక్సైడ్ వేసి అలా వదిలేయండి. ఇది గ్యాస్ స్టవ్‌పై పేరుకున్న జిడ్డును తొలగిస్తుంది. ఈ మిశ్రమం పూర్తిగా ఆరిన తర్వాత స్టవ్‌ను నీటితో శుభ్రం చేయండి. ఆ తర్వాత మెత్తటి క్లాత్‌తో స్టవ్‌ను తుడవండి. ఎంత మొండి మరకల్కైనా ఇట్టే వదలిపోతాయి. మీ స్టవ్ కొత్తదానిలా మెరిసిపోతుంది.

సాల్ట్, బేకింగ్ సోడా.. ఉప్పు, బేకింగ్ సోడా.. ఈ రెండింటినీ చెంచా చొప్పున తీసుకొని మిక్స్ చేయండి. దీనికి కొద్దికొద్దిగా నీరు కలిపి పేస్టల్లా చేయండి. దీనిలో ఒక క్లాత్ ముంచి గ్యాస్ స్టవ్ మొత్తం రుద్దాలి. మిగిలిన పేస్టనూ దానిపై రాయాలి. కొంచెం సేపు దానిని వదిలేసి.. ఆరిన తర్వాత మంచి నీటితో శుభ్రం చేయండి. ఇలా చేస్తే స్టవ్‌కి అంటుకున్న జిడ్డు, మురికి ఇట్టే వదులుతుంది.

బేకింగ్ సోడా, నిమ్మకాయ.. మీ గ్యాస్ టాప్‌పై జిడ్డు పేరుకుపోతే.. బేకింగ్ సోడా, నిమ్మకాయ మీకు సహాయపడతాయి. వీటి సహాయంతో గ్యాస్ స్టవ్ సులభంగా క్లీన్ చేసుకోవచ్చు. గుప్పెడు బేకింగ్ సోడా.. స్టవ్ టాప్‌పై చల్లాలి. దానిపై నిమ్మచెక్కతో రుద్దాలి. దాన్ని కొంచెం సేపు అలా వదిలేయండి. ఆ తర్వాత నీటితో గ్యాస్ స్టవ్ శుభ్రం చేయండి.

అమోనియా.. గ్యాస్ బర్నర్‌లు క్లీన్ చేయడానికి అమోనియా చాలా బాగా హెల్ప్ అవుతుంది. నైట్ నిద్రపోయే ముందు గ్యాస్ బర్నర్‌లు ఒక జిప్ లాక్ బ్యాగ్‌లో వేయండి, తర్వాత దానిలో అమోనియా వేయండి. తర్వత రోజు ఉదయం మంచి నీటితో బర్నర్‌లు శుభ్రం చేయండి.

డయాబెటిస్ పేషెంట్స్.. అన్నం తింటే షుగర్ పెరుగుతుందా..?

డయాబెటిక్ పేషెంట్స్‌కు రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతూ ఉంటాయి. రక్తంలోని గ్లూకోజ్.. మన శరీరంలోని శక్తికి ప్రధాన మూలం. ఈ శక్తి ఆహారంలో ఉన్న కార్బోహైడ్రేట్ల నుంచి వస్తుంది. షుగర్ పేషెంట్స్ ఆరోగ్యంగా ఉండటానికి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను కంట్రోల్ చేయడానికి కార్బోహైడ్రేట్లు కీలక పాత్రపోషిస్తాయి. డయాబెటిక్ పేషెంట్స్ మితులయ్య ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. తెలుగు రాష్ట్రాల్లో అన్నమే ప్రధాన ఆహారం. అన్నంలో కార్బోహైడ్రేట్ల స్టార్ హౌస్. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. ప్రపంచంలోని సగం జనాభా, ముఖ్యంగా ఆసియాలో అన్నం ప్రధాన ఆహారం. షుగర్ పేషెంట్స్‌కు అన్నం తినాలా? వద్దా? అనే డౌట్ ఉంటుంది. షుగర్ పేషెంట్లు ముఖ్యంగా తెల్ల అన్నం తినడానికి సందేహిస్తారు. అన్నం మెత్తగా, రుచిగా, తేలికగా జీర్ణమయ్యి, అధిక శక్తినిచ్చే ఆహారం. దీనిలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. Dt. HCMCT మణిపాల్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ , ద్వారక. వైశాలి వర్మ డయాబెటిక్ పేషెంట్స్ అన్నం తినాలా వద్దా అని, అయితే ఏ రకంగా తినాలో వివరించారు.

బియ్యం గ్లైసెమిక్ ఇండెక్స్.. ప్రతి 100 గ్రాముల బియ్యంలో దాదాపు 345 కేలరీలు ఉంటాయని డాక్టర్ ద్వారక. వైశాలి వర్మ అన్నారు. బియ్యం గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుందన్నారు. ఇందులో ఫైబర్, సూక్ష్మ పోషకాలు, పాలీఫెనాల్స్ తక్కువగా ఉంటాయి. అయినా, అన్నం ఆహారం తీసుకోవచ్చు. కానీ, దాని క్వాంటిటీ, క్వాలిటీ విషయంలో జాగ్రత్త పడాలి.

తక్కువగా తినండి.. మీ డైట్‌లో రైస్ క్వాంటిటీ లిమిటేగా తీసుకుంటే మంచిదని డాక్టర్ ద్వారక. వైశాలి వర్మ సూచించారు. అన్నంతో పాటు కూరగాయలు, కూరగాయల సలాడ్, కూరగాయల సూప్ మీ ఆహారంలో చేర్చుకుంటే మంచిది. కూరగాయలు గ్లైసెమిక్ ఇండెక్స్ కంట్రోల్ చేయడానికి సహాయపడుతాయి. తృణధాన్యాలు సమతుల్య ఆహారంలో ఒక భాగం మాత్రమే అని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో ప్రొటీన్, ఆరోగ్యకరమైన ఫ్యాట్స్, తక్కువ కార్బ్ కూరగాయలు తీసుకోండి.

బ్రౌన్ రైస్ మంచిది.. బియ్యం పైపొట్టులో అనేక పోషకాలు ఉంటాయి. వైట్ రైస్‌లో.. బియ్యంపైన ఉన్నపొట్టును పూర్తిగా పాలిష్ చేస్తారు. దినివల్ల రైస్ పోషకాలు తక్కువగా ఉంటాయి. వైట్ రైస్‌లో ఫైబర్ చాలా వరకు పోతుంది. బ్రౌన్ రైస్‌లో.. పై పొరమాత్రమే తీస్తారు, పూర్తిగా పాలిష్ పట్టరు. ఇందులో ఫైబర్ ఇతర ఫైటోకెమికల్స్, రిబోఫ్లావిన్, నియాసిన్, థయామిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో మెగ్నీషియం, ఫాస్ఫరస్, మాంగనీస్ వంటి మినరల్స్ ఉంటాయి. బ్రౌన్ రైస్ గ్లైసెమిక్ ఇండెక్స్ 50 నుంచి 54 మధ్యలో ఉంటుంది. అదే, వైట్ రైస్‌లో 64 నుంచి 70 వరకు ఉంటుంది. దీని దృష్టిలో ఉంచుకుని షుగర్ పేషెంట్స్ బ్రౌన్ వారి డైట్‌లో చేర్చుకుంటే మంచిది.

అన్నం ఇలా వండుకోండి.. అన్నాన్ని నెమ్మదిగా ఉడికించాలి. ప్రెషర్ కుక్కర్‌కి బదులు వేరే పాత్రలో అన్నం వండితే మంచిది. అన్నం వండేప్పుడు దానిలో నీరు ఎక్కువగా కలపండి. అన్నంతో పాటుగా.. ఫైబర్, ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే మంచిది. షుగర్ పేషెంట్స్ వారి డైట్‌లో పప్పులు, బీన్స్, ఆకు కూరలు, తాజా కూరగాయలు చేర్చుకుంటే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.

ఫ్రిజ్‌ని 3 నెలలకు ఒకసారి క్లీన్ చేయండి

ఒకవేళ మీకు ఎక్కువ సమయం లేకపోతే కనీసం మీ రిఫ్రిజిరేటర్‌ను ప్రతి మూడు నెలలకు ఒక సారైనా క్లీన్ చేయండి. ఎప్పుడైతే క్లీనింగ్ వంటి ప్రక్రియలను చేయరో కొన్ని సంవత్సరాల వాడకంతోనే చాలా కంప్లైంట్స్ వస్తూ ఉంటాయి. ఎంతో సులువుగా మరియు త్వరగా మీ రిఫ్రిజిరేటర్‌ను ఎలా క్లీన్ చేయాలి అని తెలుసుకోవాలి

రిఫ్రిజిరేటర్‌ని ఆఫ్ : ఎప్పుడైనా ఎలక్ట్రానిక్ అప్లయెన్సెస్‌ను శుభ్రం చేయాలి అని అనుకుంటున్నారో వాటిని ముందుగా ఆఫ్ చేయాలి. ఎందుకు అంటే ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా జాగ్రత్తగా మీ పని పూర్తి అవ్వాలంటే కచ్చితంగా వాటిని టర్న్ ఆఫ్ చేయడమే మంచిది. దాంతో ఎటువంటి ప్రమాదం లేకుండా మీరు ప్రశాంతంగా క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. అంతే కాకుండా మీ క్లీనింగ్ ప్రాసెస్ అంతా జరుగుతున్నప్పుడు ఫ్రిజ్ డోర్ ఓపెన్‌లో ఉంటే ఎంతో ఎలక్ట్రిసిటీ ఖర్చు అవుతుంది. దాని వల్ల ఎంతో వెస్టేజీ జరుగుతుంది. కాబట్టి ఫ్రిడ్జ్ ఆఫ్ చేయడం లేక ప్లగ్‌ని రిమూవ్ చేయడం వంటివి చేయాలి.

ఇలా ఫ్రిడ్జ్ క్లీనింగ్ చేస్తున్నప్పుడు ఫ్రిడ్జ్ లోపలి భాగాన్ని క్లీన్ చేయడంతో పాటు ఎక్స్టీరియర్, ప్లగ్ బోర్డు వద్ద కూడా ఉండే దుమ్మును క్లీన్ చేసుకోవచ్చు, ఇలా చేయడం వల్ల మీ ఫ్రిడ్జ్ శుభ్రం అవ్వడంతో పాటు ఫ్రిడ్జ్ ఏరియా కూడా ఎంతో క్లీన్‌గా ఉంటుంది.

ఖాళీ చేసి లోపలి భాగాన్ని శుభ్రం : మీ రిఫ్రిజిరేటర్‌లో ఉండే కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్స్, మసాలా బాక్సులు, సాస్ బాటిల్స్ మొదలైన అన్ని అన్ని రకాల ఆహార పదార్థాలు ముందుగా బయటకు తీసేయాలి. ఇలా తీసిన తర్వాత మీకు అవసరం లేని వాటిని లేక పాడైపోయిన పదార్థాలను సపరేట్ చేసుకోండి. ఆ తర్వాత ఫ్రిజ్‌లో ఉండేటువంటి ఆర్గనైజర్స్‌ను డిష్ సోప్, ఇతర క్లీనర్స్‌తో పూర్తిగా శుభ్రం చేసుకోవాలి.

ఇలా శుభ్రం చేయడానికి గోరువెచ్చని నీటిని కూడా ఉపయోగించవచ్చు. ఫ్రిడ్జ్‌లో ఉండేటువంటి లేమ వల్ల షెల్ఫ్‌లు, డ్రాయర్స్ అన్నీ కూడా జిడ్డుగా మారుతాయి. కాబట్టి ఈ విధంగా డిష్ వాష్ లిక్విడ్‌తో క్లీన్ చేయడం వల్ల ఎటువంటి దుమ్ము లేక జిడ్డుతనం వుండదు. ఈ విధంగా పూర్తిగా శుభ్రం చేసిన తర్వాత వాటిని తుడిచి ఆరబెట్టి ఉంచుకోవాలి. ఈ లోపు మీ రిఫ్రిజిరేటర్ లోపలి భాగాన్ని మైక్రో ఫైబర్ క్లాత్‌ను ఉపయోగించి తుడవండి. ఒకవేళ డస్ట్ ఎక్కువగా ఉంటే ఎలాంటి క్లీనర్స్‌ను అయినా ఉపయోగించి పూర్తిగా శుభ్రం చేసుకోండి. కొంత మంది క్లీనర్స్‌కు బదులుగా వెనిగర్ లేక బేకింగ్ సోడాను ఉపయోగించి క్లీన్ చేస్తూ ఉంటారు.

బయట భాగాన్ని శుభ్రం : రిఫ్రిజిరేటర్‌ను క్లీన్ చేస్తున్నప్పుడు కేవలం లోపలి భాగం మాత్రమే కాకుండా ఫ్రిజ్ బయట భాగాన్ని కూడా శుభ్రం చేసుకోవాలి. ఎందుకంటే మన కంటికి కనిపించని దుమ్ము ఎంతో ఎక్కువగా ఉంటుంది. కాబట్టి బయట భాగాన్ని ఈ విధంగా శుభ్రం చేసుకోండి. గోరు వెచ్చని నీళ్ళకు డిష్ సోప్, ఇతర క్లీనింగ్ సొల్యూషన్‌ను జోడించి ఒక మైక్రో ఫైబర్ క్లాత్‌ను తీసుకుని ఈ సొల్యూషన్‌లో డిప్ చేసి రిఫ్రిజిరేటర్ బయట భాగాన్ని తుడుచుకోవాలి. ఇలా బయట భాగం శుభ్రం చేస్తున్నప్పుడు రిఫ్రిజిరేటర్ పైభాగాన్ని, ఫ్రిడ్జ్ యొక్క కాయిల్స్‌ను కూడా తుడుచుకోవాలి. ఇలా శుభ్రం చేసుకున్న తర్వాత మైక్రో ఫైబర్ క్లాత్ లేక ఎలాంటి సోపర్ టవల్ అయినా తీసుకుని ఎటువంటి తడి లేకుండా శుభ్రంగ్ తుడిచేయాలి. ఇలా చేయడం వల్ల ఫ్రిడ్జ్ బయట భాగం డస్ట్ లేకుండా, తుప్పు పట్టకుండా ఉంటుంది. ఒకవేళ మీ రిఫ్రిజిరేటర్ బయట భాగం స్టెయిన్లెస్ స్టీల్ మెటీరియల్‌తో తయారు చేసినది.

శుభ్రం చేసిన తర్వాత పాటించాల్సిన చిట్కాలు : ఎప్పుడైతే పూర్తిగా మీ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేసుకుంటారో ఆ తర్వాత మీ రిఫ్రిజిరేటర్ డ్రాయర్స్‌పై షీట్స్‌ను వేసుకోండి. ఇలా చేయడం వల్ల తర్వాత క్లీనింగ్ ప్రాసెస్ సులువు అవుతుంది అని గుర్తుంచుకోండి.

ఫ్రిజ్‌లో ఎటువంటి ఎన్నో రకాల ఆహారపదార్థాలను పెడుతూ ఉంటాము. దాంతో వాసనలు ఎక్కువగా వస్తాయి. కాబట్టి ఒక చిన్న కప్పు తీసుకుని దాంట్లో కొద్దిగా బేకింగ్ సోడా వేసి ఫ్రిజ్‌లో ఒక కార్నర్‌లో పెట్టండి. దాని వల్ల మీ ఫ్రిడ్జ్‌లో ఉండే ఇటువంటి అన్ని వాసనలు ఈ బేకింగ్ సోడా పీల్చుకుంటుంది. దాంతో ఎటువంటి చెడు వాసనలు కూడా ఉండవు.

ఒకవేళ మీరు ఎక్కువ రోజులు ఇంట్లో ఉండట్లేదు అంటే బయటకు వెళ్లేటప్పుడు ఫ్రిడ్జ్ ఖాళీ చేసి మరియు ప్లగ్ తీసేసి, డోర్ ఓపెన్‌లో ఉంచి వెళ్ళండి. ఇలా చేయడం వల్ల మీరు తిరిగి ఇంటికి వచ్చేసరికి మీ ఫ్రిడ్జ్ సీట్‌గా ఉంటుంది.

ఫ్రిజ్‌లో ఖాళీ ఉంది అని ఎక్కువ సామాన్లు పెట్టకూడదు. ఎప్పుడైతే మీ ఫ్రిడ్జ్ ఓపెన్‌గా, స్పేసియస్‌గా ఉంటుందో అప్పుడే చల్లదనం బాగా సర్క్యులేట్ అవుతుంది కాబట్టి ఓవర్ క్రౌడ్ అసలు చేయవద్దు.

ఈ సమస్య ఉంటే.. ఆకలి వేయదంట..!

అయుర్వేదంలో శరీరంలో జీర్ణక్రియను, జీవక్రియల పనితీరును 'అగ్ని' అంటారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే తిన్న ఆహారం జీర్ణం అవ్వడం, దాన్ని శరీరం గ్రహించడం, సమీకరించడం ఎంతో అవసరం. ఆ పని 'అగ్ని' ద్వారా జరుగుతుంది. 'అగ్ని' ఆహారాన్ని శక్తిగా మారుస్తుంది, ఇది శరీరంలోని అన్ని ముఖ్యమైన విధులను నిర్వహించడంలో సహాయపడుతుంది. అగ్ని సమతుల్యంగా ఉంటే ఆకలి వేయడం, తిన్న ఆహారం జీర్ణ కావడం, శరీరానికి శక్తిని అందించడం వంటి అన్ని క్రియలు సక్రమంగా జరుగుతాయి. కానీ, మన శరీరంలో 'అగ్ని' పనితీరు డిస్టర్బ్ అయితే.. శరీరంలోని మొత్తం జీవక్రియ అస్తవ్యస్తంగా మారుతుంది. దీనివల్ల మన ఆరోగ్యం దిగజారుతుంది. అగ్ని సమతుల్యంగా ఉంటే.. ఆకలి సరిగ్గా వేయదు, నీరసంగా, శక్తిని కోల్పోయినట్లు ఉంటారు.

అయుర్వేదం ప్రకారం, 'అగ్ని' ఆహారాన్ని జీర్ణం చేయడం, శరీరం శక్తిని గ్రహించేలా సహాయపడుతుంది. ఇది కాకుండా, శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడం, మానసిక స్పష్టతను అందించడం, పోషకాలను శరీరం గ్రహించడం, ఆరోగ్యంగా ఉండటానికి, జీవశక్తిని అందించడం 'అగ్ని' చేసే పనులు. 'అగ్ని' పనితీరుకు ఆటంకం ఏర్పడినప్పుడు మన శరీరంలో ఎలాంటి మార్పులు కనిపిస్తాయో..మనకు వివరించారు.

నాలుక తెల్లగా మారుతుంది.. 'అగ్ని' పని తీరుకు ఆటంకం కలిగితే.. కడుపు నొప్పికి దారితీస్తుంది. దాని ప్రభావం వల్ల.. నాలుకపై మందపాటి తెల్లటి పూత పేరుకుంటుంది. మీరు నోటి ఆరోగ్యానికి, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా ఇలా జరుగుతుంటే... మీ కడుపులో సమస్య ఉందని అర్థం.

ఆకలి ఎక్కువైనా, తక్కువైనా.. మీ డైట్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నా.. మీకు ఆకలిగా ఎక్కువగా వేస్తున్నా, ఆకలిగా లేకపోయినా.. 'అగ్ని' పని తీరుకు ఆటంకం కలిగిందని అర్థం. ఈ లక్షణాలు ఉంటే.. డాక్టరను సంప్రదించడం మంచిది.

గ్యాస్ సమస్యలతో బాధపడుతుంటే.. మీరు తరచుగా ఎసిడిటీ, గ్యాస్, గుండె మంట, హీట్‌బర్న్, తిమ్మిరి వంటి కడుపు సమస్యలతో బాధపడుతుంటే.. మీ శరీరంలో అగ్ని సరిగ్గా పనిచేయడం లేదని అర్థం. ఇది జరిగితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

మలబద్ధకం ఉన్నా.. 'అగ్ని' పనితీరు డిస్టర్బ్ అయితే.. కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. దీని కారణంగా డయేరియా, మలబద్ధకం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, చురుకైన జీవనశైలి ఉన్నప్పటికీ మీకు అలాంటి సమస్యలు ఉంటే, మీరు అప్రమత్తంగా ఉండాలి.

ఏమి చేయాలి..? మీకు పైన చెప్పిన లక్షణాలు ఎదుర్కొంటుంటే.. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని డాక్టర్ రేఖా రాధామణి అన్నారు. ఈ సమస్యలు.. 'అగ్ని' పనితీరు దెబ్బ తింటే ప్రారంభమవుతాయని గుర్తుంచుకోండి.

ఈ షాంపూతో తలస్నాం చేస్తే జుట్టు బాగా పెరుగుతుంది

ముఖ్యంగా జుట్టు ఎక్కువగా రాలిపోవడం, పల్చగా అయిపోవడం, చుండ్రు మొదలైనవి. అయితే జుట్టు ఎందుకు రాలిపోతుంది అంటే కెమికల్ బేస్డ్ షాంపులను ఉపయోగించడం వల్ల. అదే విధంగా పొల్యూషన్, నీట నాణ్యత సరిగా లేకపోవడం వంటి కారణాల వల్ల కూడా జుట్టు ఊడిపోతూ ఉంటుంది. ఈ మధ్యకాలంలో చాలామంది జుట్టు రాలిపోవడం సమస్యతో బాధపడుతున్నారు. పైగా జుట్టు ఆరోగ్యంగా ఉండకుండా బలహీనంగా ఉంటుంది. కనుక ఇప్పుడు మళ్ళీ మరోసారి మనం అయుర్వేదంని అనుసరించే సమయం వచ్చేసింది. కొన్ని రకాల పాత పద్ధతుల ద్వారా మనం తిరిగి మళ్ళీ జుట్టును అందంగా మార్చుకోవచ్చు. బలంగా మార్చుకోవచ్చు. మీరు కూడా ఈ సమస్యలతో సతమతమవుతుంటే కచ్చితంగా ఆయుర్వేద చిట్కాలను అనుసరించండి. వీటిని రెగ్యులర్‌గా ఫాలో అవ్వడం వల్ల కురులు బలంగా తయారవుతాయి.

జుట్టురాలిపోవడం మొదలైన సమస్యల నుండి బయట పడొచ్చు. అమృత గడ్డం ఫౌండర్ అండ్ సీఈవో ది బ్రైట్ కాన్సెప్ట్ కొన్ని ప్రొడక్ట్ గురించి తెలియజేశారు. వీటిని అనుసరిస్తే ఖచ్చితంగా అందమైన కురులు సొంతం చేసుకోవచ్చు. నిజంగా ఇవి పాతవి అయినప్పటికీ బాగా పని చేస్తాయి. అలానే అందమైన కురులు కూడా తిరిగి మళ్లీ సొంతం చేసుకోవడానికి అవుతుంది. పైగా వీటి ధర ఎక్కువ ఏమీ కాదు. మార్కెట్లో దొరికే ప్రొడక్ట్స్‌లాగా కెమికల్స్‌తో చేసినవి కాదు.

అలోవెరా : కలబంద గురించి తెలియనిది ఏముంది కలబంద జుట్టుకు చాలా బాగా ఉపయోగపడుతుంది. జుట్టు రాలిపోవడం సమస్య నుండి బయట పడేస్తుంది. జుట్టుకి మాయిశ్చరైజరు ఇస్తుంది. అలానే ఇది జుట్టు పెరుగుదలకు కూడా ఎంతో సాయం చేస్తుంది. స్కిన్‌కి కలబంద బాగా ఉపయోగపడుతుంది. జుట్టుకి ఎలా వాడాలి అనేది చూస్తే... దీనికోసం మీరు ఏం చేయాలంటే కొద్దిగా అలోవెరా జెల్ తీసుకొని మాడుకు పట్టించాలి. తర్వాత ఒక గంట పాటు అలాగే వదిలేసి షాంపూతో తల స్నానం చేయండి. ఇలా ఈ చిన్న టిప్స్‌ని మీరు ఫాలో అవ్వడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు బలంగా మారుతుంది. ఒత్తుగా పెరుగుతుంది. ఎంతో బాగుంటుంది కనుక ఈ సింపుల్ టిప్ పాటించండి. సమస్యకు దూరంగా వుండండి.

కుంకుడుకాయ : పూర్వకాలం కుంకుడుకాయతోనే తలస్నానం చేసే వాళ్ళు. షాంపూలను కూడా ఉపయోగించేవారు కాదు. కుంకుడుకాయతో జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు బలంగా కూడా మారుతుంది. అయితే మీరు కుంకుడుకాయని ఇలా ఉపయోగిస్తే మీ జుట్టు బాగుంటుంది. పైగా జుట్టుకు సంబంధించిన లోపాలు సమస్యలు కూడా దీంతో తొలగిపోతాయి.

ఈ షాంపూని ప్రిపేర్ చేయడానికి మీకు కావలసినవి ఏంటనేది చూస్తే... ఉసిరి, కుంకుడుకాయ, శికకాయ ఈ మూడింటిని సమపాళ్ళలో తీసుకోండి. ఈ మూడింటిని నీళ్లలో వేసి మరిగించండి. దీంతో జుట్టుని వాష్ చేయండి. ఇలా చేస్తే జుట్టు బలంగా, దృఢంగా ఉంటుంది. సహజ సిద్ధమైన ఈ పదార్థాలన్నీ వాడడం వల్ల ఎటువంటి హాని కలగదు. జుట్టు ఒత్తుగా ఎదుగుతుంది. జుట్టుకు సంబంధించిన సమస్యల నుంచి కూడా బయటపడొచ్చు.

త్రిఫల : త్రిఫల జుట్టుకి ఎంతో బాగా పని చేస్తుంది త్రిఫలలో ఉండే ఉసిరి హరితకి జుట్టు సమస్యలను తొలగిస్తాయి. జుట్టు బలంగా మారుతుంది. హరితకిలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. వీటి వల్ల జుట్టు బాగుంటుంది. కురులకు కలిగిన సమస్యలను మనం దూరం చేసుకోవచ్చు. చుండ్రు కూడా తగ్గుతుంది. మీరు త్రిఫల పొడిని కొబ్బరి నూనెలో కలిపి జుట్టుకు పట్టించి ప్రయోజనాన్ని పొందొచ్చు. లేదంటే మీ డైట్‌లో కూడా తీసుకోవచ్చు.

మనం ఎలా అయితే శరీరంపై శ్రద్ధ పెడతామో అలానే జుట్టుపై కూడా శ్రద్ధ పెట్టాలి. అప్పుడు కచ్చితంగా జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. అయితే జుట్టు ఊడిపోవడం అనేది మీ లివర్ ఆరోగ్యం, సరైన డైట్ లేకపోవడం వల్ల కూడా అవ్వొచ్చు. త్రిఫలను తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు కూడా తొలగిపోతాయి.

బ్రహ్మీ : ఆయుర్వేదంలో బ్రహ్మీ మిరాకిల్ చేస్తుంది. బ్రహ్మీతో ఒత్తిడిని తొలగించుకోవచ్చు. అలానే బ్రహ్మీతో ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయి. చుండ్రు, దురద వంటి సమస్యలను కూడా తొలగిస్తుంది. బ్రహ్మీ నూనెను తలకు అప్లై చేసుకోవడం వల్ల ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. పైగా స్ప్లిట్ ఎండ్స్ కూడా తగ్గుతాయి. ఏదైనా సమస్యలు ఉన్నా కూడా తొలగిపోతాయి. చూశారు కదా ఆయుర్వేదం ఎంతలా పని చేస్తుంది అనేది. మరి వీటిని రెగ్యులర్‌గా ఫాలో అయి అందమైన కురులును మీ సొంతం చేసుకోండి. ఈ సమస్యల నుండి బయట పడండి.

పెండెం దొరబాబు చేతుల మీదగా పిఠాపురం జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పట్టణంలో స్థానిక శాసనసభ్యులు పెండెం దొరబాబు చేతుల మీదగా వారి కార్యాలయంలో పిఠాపురం జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నిత్యం అక్షరం అనే ఆయుధంతో ప్రజల పక్షాన ఉండే జర్నలిస్టులూ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని వారు చేసే సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఈ అసోసియేషన్ ద్వారా ఆర్థికంగా బలహీనపడిన, మరియు ఆనారోగ్యానికి గురైన పాత్రికేయులకు తోటి పాత్రికేయులతో కలిసి ఆర్థికంగా వారికి సహాయం చేసి పాత్రికేయులు అందరికీ అండగా ఉండటానికి, నిత్యం వార్తా రూపమే కాకుండా ప్రజల మధ్యలోకి వచ్చి సేవ చేయడమే ఈ అసోసియేషన్ యొక్క లక్ష్యమని వారు తెలిపారుఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాపకం కోసమే ఏపీ పోలీసుల ఆరాటం

అమరావతి: ప్రభుత్వ ప్రాపకం కోసం ఏపీ పోలీసులు మరీ సాగిలపడడాన్ని ప్రజలెవ్వరూ ఆమోదించరని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. పోలీసులు చట్టం ప్రకారం పనిచేయాలని సూచించారు. కుప్పంలో నిరసనలు చేపడితే హత్యాయత్నం కేసుపెట్టారని మండిపడ్డారు. ఏపీ పోలీస్ అనే బ్రాండ్ సర్వనాశనం కావడానికి ప్రజలకు పోలీసు లపై నమ్మకం పోవడానికి ప్రస్తుతం ఏపీలో జరుగుతునే కొన్ని ఘటనలుచాలని ట్విట్టర్ లో ఆరోపించారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకునేది నిందితులను రక్షించేందుకు కాదని గుర్తించుకోవాలని అన్నారు.విజయవాడలో దాడి చేసి కన్ను పోగొడితే స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారని ఆరోపించారు. ఈ రెండు ఘటనల్లో వ్యవహరించిన తీరు పోలీసు శాఖ ప్రతిష్టకే మాయని మచ్చగా మిగులుతుందని అన్నారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం పోవడానికి ఈ ఘటన చాలని పేర్కొన్నారు. పోలీసులు తమ శాఖ పనితీరు, తాము ఎటువైపో స్పష్టంగా చెప్పారని విమర్శించారు.

సకాలంలో స్పందన

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సకాలంలో స్పందించారు. రాకపోకలకు ఇబ్బందులు తొలగించారు. పార్వతీపురం పట్టణంలో నారాయణ, చైతన్య పాఠశాలలకు వెళ్ళే రహదారిలో గురువారం వరహా గెడ్డ ప్రమాదకర స్థాయిలో నీటి ప్రవాహం ఉండటం, ఆ దారిలో వెళ్ళవచ్చే వాహనాలకు, బాటసారులకు తీవ్ర ఇబ్బంది కలిగింది. ఈ సమాచారం జిల్లా కలెక్టర్ కు తెలిసిన వెంటనే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. తహశీల్దార్ శివన్నారాయణ, మునిసిపల్ కమీషనర్ జె.అప్పల రాము నాయుడు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వరద ప్రవాహం మళ్లించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. జెసిబిలను, మునిసిపల్ సిబ్బందిని వెంటనే తరలించి వెంటనే ఇసుక బస్తాలను వేసి నీటి మళ్లింపు చర్యలు చేపట్టారు. నీటి ప్రవాహానికి ఆటంకం కలుగకుండా ఉండుటకు పూడిక తీసి, కాలువలో ఉన్న మొక్కలను తొలగించారు. జిల్లా కలెక్టర్ తీసుకున్న చర్యల పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

అన్న సమారాధన ప్రారంభించిన రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి కొత్తూరు ఎన్టీవోస్ కాలనీలో శ్రీ శిరిడీ సాయి బాబా యాత్ అధ్వర్యంలో గణేష్ ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అనకాపల్లి వై. సి.పి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ హాజరయ్యారు. వినాయక స్వామిని దర్శించుకొని. భారీ అన్నసామారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పి వైస్ చైర్మన్ బీసెట్టి వెంకట సత్యవతి, సర్పంచ్ సప్పర్ల లక్ష్మి ప్రసన్న, బిశెట్టి జగన్, శిల్పర శెట్టి బాబి, మేడిశెట్టి సత్తిబాబు, దొడ్డి రమణ, శ్రీ శిరిడి సాయిబాబా గుడి వ్యవస్థాపక అధ్యక్షులు అప్పలనాయుడు , దేవాలయం ప్రధాన అర్చకులు దివాకర్, మల్లు రమణబాబు, మూర్తి రాజు శంకర రావు, వల్లి బాయ్, సాగర్, శివ, పరమేష్, గణేష్, సతీష్, కమిటీ సభ్యులు ఎన్టీవోస్ కాలనీ యాత్ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

విజయవాడలోని కృష్ణలంక పోస్టాఫీసులో భారీ కుంభకోణం

దాదాపు రూ.కోటికి పైగా నిధులు గోల్‌మాల్!



విజయవాడ: విజయవాడలోని కృష్ణలంక పోస్టాఫీసులో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. దాదాపు రూ.కోటికి పైగా నిధులు గోల్‌మాల్ జరిగినట్టు తెలుస్తున్నది. డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు పక్కదారి పట్టినట్టుగా అధికారులు గుర్తించారు. అయితే, ఎంత మొత్తంలో గోల్‌మాల్ జరిగిందో తెలుసుకునే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ కుంభకోణం వెనక పోస్టు మాస్టర్ హస్తం ఉన్నట్టుగా అధికారులు అనుమానిస్తున్నారు. గతేడాది జూన్‌లో కృష్ణలంకలోని పోస్టాఫీస్‌లో పోస్టుమాస్టర్‌గా మనోజ్ విధుల్లో చేరారు. కృష్ణలంక ప్రాంతంలో ఎక్కువ మంది కూలీలే ఉన్నారు. ఈ పోస్టాఫీసులో 7 నేల వరకు పొదుపు, ఎఫ్‌డీ, ఆర్డీ ఖాతాలు ఉన్నాయి. డబ్బులు జమ చేయించుకుని నిధులు ఇతర ఖాతాలకు మళ్లించడం ద్వారా పెద్ద మొత్తంలో నిధులను తన సొంతానికి వాడుకున్నట్టు అధికారులు గుర్తించారు. ప్రతి నెలా పడ్డీ చెల్లిస్తూ నమ్మబలికాడు. కొంతకాలం పాటు ఇలా సాఫీగా నడిపిన పోస్టుమాస్టర్.. పొదుపు, ఆర్డీ, ఎఫ్‌డీ ఖాతాల్లో నగదు జమ చేసే వినియోగదారులకు పాస్ పుస్తకాలు ఇవ్వకుండా మోసం చేశారు. ఈ కుంభకోణం వెలుగులోకి రాగానే అధికారులు వేగంగా స్పందించి కుంభకోణానికి పాల్పడినట్టుగా అనుమానిస్తున్న పోస్టుమాస్టర్ మనోజ్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కుంభకోణం బయటకు పొక్కకుండా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకున్నప్పటికీ.. లాభం లేకుండా పోయింది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. ప్రస్తుతం ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వినియోగదారులకు తెలియకుండా వారి డబ్బులతో మనోజ్ వ్యాపారాలు చేసినట్టుగా తెలుస్తున్నది. ఇప్పటివరకు తేలిన లెక్కల ప్రకారం రూ. కోటికిపైగా వసూలు చేసినట్టు తెలుస్తున్నది. ఈ వ్యవహారంపై అధికారులు విచారణ చేపట్టారు. ఆయన నుంచి దాదాపు రూ.10 లక్షలు రికవరీ చేసినట్టు సమాచారం. శాఖాపరమైన విచారణ కోసం వినియోగదారులు పాస్‌పుస్తకాలు, స్టేట్‌మెంట్లు, తదితర వివరాలతో సంప్రదించాలని పోలీసులు సూచిస్తున్నారు.

15న రాష్ట్ర అధికార భాషా సంఘం పర్యటన

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర అధికార భాష సంఘం ఈ నెల 15వ తేదీన అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అధ్యక్షతన పర్యటిస్తుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేస్తూ అధికార భాషా సంఘం 15వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లాకు చేరుకుంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలుగు భాష అమలు, తనిఖీపై అన్ని శాఖలతో సమీక్షిస్తుందని చెప్పారు. మధ్యాహ్నం పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయంలో పరిశీలిస్తుందని ఆయన చెప్పారు. అధికార భాష అమలుకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.

సెప్టెంబర్ 20.వ.తేదీన జరుగు ధర్నాని విజయవంతం చేయాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): సెప్టెంబర్ 20 వ తేదీ న జరుగు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ను విజయవంతం చేయాలనీ సిఐటియు జిల్లా అధ్యక్షులు గొర్లి వెంకటరమణ పిలుపునిచ్చారు. సి ఐ టి యు జిల్లా కమిటీ ఆదేశాలు మేరకు పార్వతీపురం మున్సిపల్ ఆఫీస్ వద్ద కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ కార్మికులకు నష్టం,కష్టం కలిగిస్తున్న ఆప్కాస్ విధానం రద్దు చేయాలని,బకాయి పడ్డ హెల్త్ అలవెన్స్ వెంటనే ఇవ్వాలని,కార్మికులు ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యులలో ఒకరికి పని కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. ఇందులో భాగంగా ఈనెల 20.వ.తేదీన కార్మిక సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం కి కార్మికులందరూ రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ శంకర్రావు, సిహెచ్ సింహాచలం, బి రవి, జి గంగయ్యలు,పి సంతు, జి లక్ష్మి, పి ఇప్పలమ్మ, పాపులమ్మ, సుజాత, కే చంద్ర, పి హరి, ఎం ప్రేమ, జి గంగరాజు, అప్పారావు పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికులు, కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులు,డ్రైవర్లు,మేస్త్రీలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో గల స్త్రీలు అధికంగా ఎదుర్కొంటున్న రక్తహీనతకి నివారణకు కృషి చేయండి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం డివిజన్ ఐసిడిఎస్ నూతన పిఓ (ఎఫ్ఎస్) గా ఇటీవల అదనపు బాధ్యతలు చేపట్టిన ఐసిడిఎస్ సిడిపిఓ జి. సుగుణ కుమారి ఎమ్మెల్యే అలజంగి జోగారావు నీ పార్వతీపురంలో గల క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్చాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి అభినందనలు తెలియచేస్తూ గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య పరిరక్షణ, వారందరికీ పౌష్టికాహారం అందేలా, గ్రామీణ ప్రాంతాలలో గల స్త్రీలు అధికంగా ఎదుర్కొంటున్న రక్త హీనత సమస్యను నివారించేందుకు శాఖా పరంగా పూర్తి బాధ్యతలు నిర్వర్తించాలా పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంట పాల్గొన్నారు.

నేటినుంచి ప్రెస్ క్లబ్ సభ్యత్వానికి దరఖాస్తులు

విజయనగరం: విజయనగరం ప్రెస్ క్లబ్ లో సభ్యులుగా చేరేందుకు ఈ నెల 9 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి, ప్రెస్ క్లబ్ తాత్కాలిక నిర్వహణా కమిటీ కన్వీనర్ డి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రెస్ క్లబ్ లో అడహాక్ కమిటీ సమావేశం గురువారం జరిగింది. 2022-23 సంవత్సరానికి సంభందించి, ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు, ఇతర అంశాలపై చర్చించి, పలు నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. విజయనగరం జిల్లా కేంద్రంలో పని చేస్తూ, ఇక్కడ అక్రిడేషన్ కలిగి ఉన్న పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మాత్రమే ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు ప్రెస్ క్లబ్ సభ్యత్వానికి శుక్రవారం నుంచి, జిల్లా సమాచార శాఖా కార్యాలయంలో దరఖాస్తులను జారీ చేయనున్నట్లు రమేష్ తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులకు, ఆధార్, ప్రస్తుత అక్రిడేషన్ కార్డుల జెరాక్స్ కాపీలు, రెండు ఫొటోలను జత చేసి, ఈ నెల 20 వ తేదీ లోగా తమ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను 21 వ తేదీ నుంచి, 25 వరకు అడహాక్ కమిటీ పరిశీలించి, 26 వ తేదీ నుంచి సభ్యత్వాలను జారీ చేస్తుందని వివరించారు. దరఖాస్తు ఆమోదం పొందిన జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కోసం రూ. 300 రుసుము చెల్లించవలసిందని తెలిపారు. అక్టోబరు 1 నుంచి సభ్యత్వ కార్డులను జారీ చేయడం జరుగుతుందని డిఐపిఆర్ఓ రమేష్ పేర్కొన్నారు.

ఫౌండింగ్-2007 IMC
International Marketing Corporation Pvt. Ltd.
W.H.O. GMP CERTIFIED COMPANY
Gold Medal, National Achievement Award Winner & ISO 9001:2015

ఆర్గానిక్ & ఆయుర్వేదిక్ డైలీ ప్రొడక్ట్స్

భారతీయ కంపెనీ - కెమికల్ ఫ్రీ ప్రొడక్ట్స్
2007 నుండి 2022 వరకు 15 సంవత్సరములు సక్సెస్‌ఫుల్ జర్నీ
కోటి 20 లక్షలకు పైగా సంతృప్తి చెందిన వినియోగదారులు

మా వద్ద లభించు నిత్యవసర వస్తువులు & పూడ్ సప్లిమెంట్స్

1.హోమ్‌కేర్ :- బట్టలు, పాత్రలు, గచ్చులు, అద్దములు, టాయిలెట్ మరియు బాత్‌రూమ్ శుభ్రపరుచుకొనేవి, అగరబత్తులు, దూప్‌స్టిక్స్, మొదలగునవి.
2. పర్సనల్ కేర్ :- టూత్ పేస్ట్‌లు, డెంటల్ బ్రష్, పౌడర్స్, హెయిర్ ఆయిల్, హెయిర్ కలర్స్, షాంపు & కండిషనర్స్, పర్ఫ్యమ్స్, డియోడరెంట్, షెవింగ్ మెటీరియల్స్ మొదలగునవి.
3. బ్యూటీ కేర్ :- సబ్బులు, ఫెయిర్‌నెస్ క్రీమ్‌లు, ఫేస్ వాష్‌లు, ఫేస్ స్క్రబ్, సనస్క్రీన్ & మాయిశ్చరైజింగ్ లోషన్స్ ఫేస్ ప్యాక్, యాంటీ ఏజింగ్ క్రీమ్ మొదలగునవి.
4. పూడ్ ప్రొడక్ట్స్:- టీ & కాఫీ పొడి, వంట నూనె, సైంధవ లవణం (ఉప్పు), పసుపు, కారం, జీలకర్ర, ధనియాలు, మసాలాలు, సూప్స్ గ్రీన్ టీ మొదలగునవి.
5. హెల్త్ కేర్ :- సాధారణ జబులు, దగ్గు, తలనొప్పి మొదలుకొని అనేక దీర్ఘకాలిక వాధ్యులగు షుగర్, బిపి. థైరాయిడ్, గుండె, కిడ్నీ, లివర్, కంటి, చర్మ, శ్వాస, సంతాన సమస్యలు, అజీర్ణం, కీళ్ళ నొప్పులు, ఉబకాయం మొదలగు వాటిని సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా నివారించే ఆయుర్వేదిక్ ఉత్తత్తులు.
6. అగ్రికల్చర్ :- ఎటువంటి రసాయినిక ఎరువులు మరియు పురుగుల మందులు వినియోగించకుండా సేంద్రియ పద్ధతిలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడిని ఇచ్చే ఆర్గానిక్ వ్యవసాయం చేసే ఉత్తత్తులు.
7. వెటర్నరీ :- పాడి పశువులు మరియు పెంపుడు జంతువుల సంతాన ఉత్తత్తి, నాడీ వ్యవస్థ, ఉత్పాదకతని మెరుగుపరిచే, ఎముకల బలోపేతం మరియు పాల ఉత్తత్తిని పెంచే ఉత్తత్తులు.

ఆయుర్వేదం స్వీకరించండి! ఆరోగ్యంగా జీవించండి!!
స్వదేశీ వస్తువులను వాడుదాం! దేశ సంపదను పెంచుదాం!!

హోం డెలివరీ సదుపాయం కలదు సెల్: 9494403343

ఉపవాసంతో ఏమిటి లాభం?

మంచి పెరుగుతోంది..
- ఆయుర్దాయం పెరుగుతోంది
- ఒంట్లో ఇన్సులిన్‌ను గ్రహించే స్వభావం మెరుగవుతోంది
- రక్తంలో గ్లూకోజు నిల్వలపై నియంత్రణ పెరుగుతుంది
- ఒత్తిడిని, వ్యాధులను తట్టుకునే శక్తి పెరుగుతోంది
- ఏకాగ్రత, మెదడు పని తీరు మెరుగవుతున్నాయి
- వృద్ధాప్య ఛాయలు త్వరగా దరిజేరుటం లేదు
- ఆకలిపై నియంత్రణ మెరుగవుతుంది

చెడు తగ్గుతోంది..
- అధిక రక్తపోటు (హైబీపీ) వెనకంజ వేస్తోంది
- పెద్దపెద్ద వ్యాధులకు మూలమైన 'వాపు స్వభావం' తగ్గుతోంది
- ఒంట్లో పేరుకున్న కొవ్వు కరగటం మొదలవుతోంది
- బ్రైగ్రిజరైడ్లు, చెడ్డ కొలెస్ట్రాల్ అదుపులోకి వస్తున్నాయి
- కణాలను దెబ్బతీసే 'ఆక్సిడేటివ్ స్ట్రెస్' తగ్గుతోంది, తద్వారా క్యాన్సర్ ముప్పు తగ్గుతోంది
- రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ వంటి 'ఆటోఇమ్యూన్' సమస్యలు తగ్గుముఖం పడుతున్నట్టు స్పష్టంగా గుర్తించారు

Vedala Organics
Natural & Hygenic
Former Produced Products
వేదాల ఆర్గానిక్స్ వారి ఉత్పత్తులు :

- గౌ దంత మంజన్
- బాత్ పౌడర్
- డిష్ వాషర్
- ఫేస్ ప్యాక్
- హెయిర్ ప్యాక్
- హెయిర్ ఆయిల్
- కుంకుడు
- ఫ్లోర్ క్లీనర్
- 3 IN ONE శానిటైజర్
- డూప్ స్టిక్స్
- ఆవు నెయ్యి
- గౌ టియా
- గ్యాస్ రిలీవర్
- అమృతం
- గౌ పంచికం
- ఆవు పిడకలు
- ఉసిరి పొడి
- ఆవునెయ్యి ఒత్తులు
- ఆర్గానిక్ మ్యాసూర్
- మ్యాసూర్,
- నేచ్యురల్ స్క్రబ్బర్స్
- మందార పొడి
- మెంతి పొడి
- రైస్
- పల్లీస్
- ఆర్గానిక్ పాట్టు మినపప్పు
- ఆర్గానిక్ పాట్టు పెసర
- ఆర్గానిక్ కందిపప్పు
- బెల్లం
- వేరు శనగ గుళ్ళు
- కూరకారం
- ఎండుమిర్చి
- బ్రౌన్ రైస్ పిండి
- కరివేపాకు కారం
- కందిపొడి
- బ్రౌన్ రైస్ స్నాక్స్

• మనం రకరకాల వాటి పేర్లుతో, దీన్ని బాగున్నవి, నమ్మకాలు, ఫ్రాంచైజీలు, గ్రీన్‌లోగో ఉపయోగించి స్ట్రైజెస్‌కి,
• S.L.S ఫ్రీ,DEA లాంటివి మన శరీరంకి హాని కారక పదార్థాలను ఉపయోగించుకుంటూ ఆరోగ్యాన్నిచ్చామని చెప్పి ఉత్పత్తులను మోసానికి తయారు చేయబడుతుంటుంది.
• ప్రస్తుత మార్కెటింగులో ఆరోగ్యాలు అంటూ కొనుగోలుదారులని మభ్యపెట్టి, తమ ఉత్పత్తులకి మోసపూరిత రుచులను కలిపి అధిక మోతాదులో పెంచుతూ జనాన్నిమభ్యపెడుతూ, తమ ఉత్పత్తులను, ఇతరులకు విక్రయించడమే కాకుండా ఇతరులకు తయారుచేసి ఇస్తుంటారు.
• పంచదార్లేని మిఠాయి పురుగులా కనిపించేలాంటి కల్తీమాయలు (కెమికల్స్ ప్రాసెస్డ్ ఫుడ్స్) ఉపయోగించేవారు.
• దుకాణాలు రకరకాల ఉత్పత్తులను పేరులా అందించడమే "మేము ఇచ్చాక్స్" యొక్క ముఖ్య లక్ష్యం.

దొరే నం: 23-22-104, శాస్త్రీనీ లేదోగేటరు ప్రక్కన, శివాలయం రోడ్, సత్యనారాయణపురం, విజయవాడ - 11.
Cell: 9493508210®, 9491028604®

కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు మళ్లీ వరద పోటెత్తుతున్నవరద

కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు మళ్లీ వరద పోటెత్తుతున్నది. జూరాల నుంచి నాగార్జున సాగర్ వరకు భారీగా వరద వస్తుండడంతో అధికారులు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల ప్రియదర్శిని జలాశయానికి 1.75లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. జలాశయం 36గేట్లు ఎత్తి 1.85లక్షల క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు అధికారులు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.51 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 318.16 అడుగులు. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 9.65 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి నిల్వ 8.92 టీఎంసీలుగా ఉన్నది.అలాగే శ్రీశైలం జలాశయంలోకి భారీగా వరద వస్తుండడంతో ప్రాజెక్టు తొమ్మిది గేట్లను పది అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్ వే ద్వారా 2,51,847 క్యూసెక్కులు సాగర్ వైపు వెళ్తున్నది. జూరాలతో పాటు సుంకేశుల నుంచి 3,50,341 క్యూసెక్కుల ప్రవాహం వచ్చి చేరుతున్నది. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 884.80 అడుగులు ఉన్నది. గరిష్ఠ నీటినిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 214.84 టీఎంసీలు ఉన్నది. శ్రీశైలం కుడి, ఎడమ గట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.విద్యుత్ ఉత్పత్తి ద్వారా 62,446 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో సాగర్‌కు విడుదలవుతున్నది. అలాగే నాగార్జున సాగర్‌లోకి భారీగా వరద వచ్చి చేరుతున్నది. దీంతో 20 గేట్లను పది అడుగుల మేర ఎత్తి 2.93 లక్షల క్యూసెక్కులు స్పిల్‌వే ద్వారా విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటిమట్టం 589.30 అడుగులు కాగా.. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. ప్రస్తుతం 309.93 టీఎంసీల మేర నీరుండగా.. గరిష్ఠ నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు. ప్రస్తుతం జలాశయానికి 3.10లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. అదేస్థాయిలో దిగువకు నీటిని వదులుతున్నారు.

ఆటో బైక్ ను ఢీకొనడంతో వ్యక్తికి గాయాలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఆటో బైక్ ను ఢీకొనడంతో వ్యక్తికి గాయాలయ్యాయనీ భీమిలి పోలీసులు చెప్పారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం సాలూరు , శివరామపురం కు చెందిన నేమాని వెంకటరమణ విశాఖ నుంచి సాలూరు బైక్ పై వెలుతుండగా తగరపువలస గొస్తనీనది బ్రిడ్జి దగ్గరకు వచ్చేసరికి ఆటో బలంగా ఢీకొనడంతో వెంకటరమణ కు తలపై బలమైన గాయాలయ్యాయనీ చెప్పారు. దాంతో క్షతగాత్రుడుని చికిత్సనిమిత్తం ఎన్ ఆర్ ఐ కి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ సర్కార్‌కు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటం



కోల్‌కతా: నరేంద్ర మోదీ సారధ్యంలోని బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో విపక్షం ఐక్యంగా పోరాడుతుందని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చెప్పారు. విపక్షాలు ఐక్యంగా ఉన్నాయని ఎన్నికల్లో తామంతా కలిసి పోరాడతామని ఆమె స్పష్టం చేశారు. నితీష్ కుమార్, హేమంత్ సొరెన్, ఇతర నేతలతో కలిసి ముందుకు సాగుతామని అన్నారు.రాజకీయం అంటేనే యుద్ధరంగమని తాము 34 ఏండ్లుగా పోరాడుతున్నామని దీదీ పేర్కొన్నారు. రాజకీయ పార్టీల్లో విభేదాలను మీడియా గొరంతను కొండంతలుగా చూపుతుందని ఆరోపించారు. గతంలో తనకు అభిషేక్ బెనర్జీ మధ్య విభేదాలున్నాయని చూపారని, ఇలాంటి కథనాలతో టీఆర్పీ పెరగదని ఆమె హితవు పలికారు.పశువుల స్మగ్లింగ్ కేసులో టీఎంసీ నేత అనుబ్రత మొండల్ అరెస్టును ప్రస్తావిస్తూ అనుబ్రత మొండల్ సాహసిగా జైలు నుంచి తిరిగివస్తారని అన్నారు. బడా నేతలను అరెస్ట్ చేస్తే కార్యకర్తలు నిస్పృహకు లోనవుతారని వారనుకుంటున్నారని ఆరోపించారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న విజయదుర్గ, శివ సత్యనారాయణలను సన్మానించిన తూరంగి గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు



కాకినాడ, (విశాఖ సమాచారమ్): గురుపూజో త్సవం సందర్భంగా కాకినాడ జిల్లా జేఎన్టీయూకే అల్యూమిని ఆడిటోరియం నందు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నందుకుగాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూరంగి ప్రధానోపాధ్యాయిని కె. విజయదుర్గ గారిని అదేవిధంగా బ్రహ్మకుమారి ఈశ్వరి సంస్థ వారిచే సన్మానం అందుకున్నందుకుగాను క్రాఫ్ట్ టీచర్ ఎం శివ సత్యనారాయణని తూరంగి గ్రామ పెద్దలు ఎక్స్ సర్పంచ్ బలగం ప్రసన్న కుమార్ అదేవిధంగా మిగతా నాయకులు పేరంట్ కమిటీ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం వీరిని ఘనంగా సత్కరించడం జరిగినది

పి. వాసంతి ప్రియాంకకు నేషనల్ సి.సి.ఆర్.టి. స్కాలర్‌షిప్ అవార్డు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎన్.ఎ.డి. కేంద్రీయ విద్యాలయంలో 9వ తరగతి చదువుచున్న పి.వాసంతి ప్రియాంకకు చిత్ర లేఖనంలో ప్రతిష్టాత్మకమైన సెంటర్ ఫర్ కల్చరల్ రీసార్సెస్ అండ్ ట్రైనింగ్ (సి.సి.ఆర్.టి.) న్యూఢిల్లీ అవార్డు లభించింది.

మూడు దశలుగా సాగే ఈ పోటీ విద్యాలయ స్థాయిలో జనవరి 2021, 2022 మార్చి 7న రీజనల్ సి.సి.ఆర్.టి. సెంటర్, హైదరాబాద్ లోను, ఫైనల్ సెలక్షన్ జూన్ 2022లో న్యూఢిల్లీ-ద్వారకాలో జరగగా ప్రియాంక చిత్రించిన "దీపావళి" పండుగ పెయింటింగ్‌కు చిత్రలేఖనం విభాగంలో కల్చరల్ టేలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్ (సి.టి.యస్.యస్.) ద్వారా వాసంతి ప్రియాంక ఎంపిక కాగా ఈ అవార్డు కింద జూలై 2022 నుంచి తన 3వ సంవత్సరం డిగ్రీ వరకు ప్రతి సంవత్సరం రూ. 12,600/లను అందజేస్తూ, చిత్రలేఖనంలో తనకు ప్రత్యేక శిక్షణను ఏర్పాటు చేస్తారు. 10 సంవత్సరములు నుంచి 20 సంవత్సరములు లోపు ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపిక చేయడంతోబాటు జాతీయస్థాయి సి.సి.ఆర్.టి. అవార్డు పొందిన విద్యార్థులకు జాతీయ బాలబాలికల చిత్రలేఖనం వర్క్‌షాప్ కమ్ చిత్రలేఖన ప్రదర్శనలో పాల్గొనే అర్హతను, అవకాశాన్ని కల్పిస్తారు.

విద్యాలయ రిటైర్డ్ ఆర్ట్ టీచర్ బి. శశిభూషణరావు ప్రత్యేక శిక్షణలో ఇప్పటివరకు 550 వరకు పెన్సిల్ స్కెచ్‌లు 100 పైగా కలర్ స్కెచ్‌లు, 100 పోస్టల్ గ్రీటింగ్స్ వేయగల్గిన వాసంతి ప్రియాంక ప్రతిభను గుర్తిస్తూ 2021 నవంబరు 28న లైన్స్‌క్లబ్-111, విశాఖపట్నం వారు "ఎచివ్‌మెంట్" అవార్డుతో సత్కరించారు. పెన్సిల్ బేసిలైన్ అవసరం లేకుండా కుంచె మరియు రంగులను ఉపయోగించి డైరక్ట్‌గా చిత్రాన్ని చిత్రించగల ప్రతిభ కల్గిన ఈ చిన్నారి వివిధ సంస్థల జాతీయ స్థాయి బాలబాలికల చిత్రలేఖనం పోటీల్లో కొనసేమ చిత్రకళాపరిషత్, వండర్ ఆర్ట్ వరల్డ్, అమలాపురం, భగీరథి ఆర్ట్ ఫౌండేషన్ విశ్వకళాదర్శిని, రాజమండ్రి, అమీర్ ఆర్ట్ అకాడమి, నెల్లూరు, డ్రీమ్ చైల్డ్ ఆర్ట్ అకాడమి, విజయవాడ, చిల్డ్రన్ మేగజైన్, ఎర్రాబలం, కేరళ, ప్రతాప్ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్, చిత్రకళా దర్శిని, చెన్నై వారు నిర్వహించిన పోటీల్లో 10 బంగారు పతకాలు, 6 రజత పతకాలు, 20 వరకు ప్రశంశ పత్రాలతోపాటు జిల్లా మరియు నగరస్థాయిల నుంచి 20 వరకు వివిధ స్థాయి బహుమతులు లభించాయి.

తల్లిదండ్రులు పి.నరసింహరాజు (ప్రైవేట్ సూపర్‌వైజర్), కాగా తల్లి పి.లలిత, కాంట్రాక్చువల్ టీచర్‌ల ప్రోత్సాహంతో తన 6వ ఏట నుంచి చిత్రకళాపై మక్కువ పెంచుకొన్న వాసంతి ప్రియాంక కేమిలిన్ & కోకోయా కలర్స్ మెటీరియల్ డివిజన్, ముంబాయి వారు నిర్వహించిన పెయింటింగ్ వర్క్‌షాప్ మరియు చిత్రకళా ప్రదర్శనలో రెండు పర్యాయాలు పాల్గొని పలువురి ప్రశంసలు అందుకుంది.

ప్రతిష్టాత్మకమైన సి.సి.ఆర్.టి. అవార్డు పొందిన వాసంతి ప్రియాంకను, తన తల్లిదండ్రులను మరియు శిక్షణనిచ్చిన రిటైర్డ్ ఆర్ట్ టీచర్ బి.శశిభూషణరావులను ప్రిన్సిపల్ ఎస్.ఆదిశేషశర్మ అభినందించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పై సమీక్ష

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లాలలో అమలవుచున్న తీరుపై గురువారం జిల్లా కలెక్టర్లతో ముఖ్య కార్యదర్శి డా. సమీర్ శర్మ మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ముఖ్య కార్యదర్శి డా. సమీర్ శర్మ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అమలుపై సమీక్షించారు. పథకాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు పంపించాలన్నారు. సర్వే పనులు త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కోన శశిధర్ తో కలిసి సమీక్ష నిర్వహిస్తూ పరిశుభ్రతపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పరిశుభ్రత, ప్రాధాన్యత భవనాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యతా భవనాలు నిర్మించేందుకు సిమెంటు, ఇసుము, తదితర అవసరాల వివరాలు తెలియజేస్తే సరఫరాకు చర్యలు చేపడతామన్నారు. ప్రాధాన్యత భవన నిర్మాణాల జాబితా పంపాలని తెలిపారు. జిల్లా అధికారులు, మండల అధికారులు నిర్మాణపనులను తనిఖీ చేయాలన్నారు. పరిశుభ్రత పై కలెక్టర్లు దృష్టి సారించి డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు గ్రామాలను సందర్శించి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష (ఆర్ సర్వే) ప్రగతిపై భూపరిపాలన కమీషనర్ సాయి ప్రసాద్ భూపరిపాలన సెక్రెటరీ అమ్మాద్ బాబు తో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష (ఆర్ సర్వే) పనులను వేగవంతం చేయాలని ఆయన జిల్లా కలక్టర్ల ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడుపరిష్కరించుకోవాలన్నారు. వివాదాలు లేని భూరికార్డుల రూపకల్పనకు ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో భూసర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. భూరికార్డుల సవరణ, 22ఏ, మ్యుటేషన్స్ కోసం అందిన దరఖాస్తులపై ఏఈడీలు, తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో విచారణలు జరిపి, తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు . అధికారులందరూ సమన్వయంతో పనిచేసి గడువులోపల రీసర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.పాఠశాల విద్య ప్రత్యేక ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్ గురువారం సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు జి.శ్రీనివాసులు, నాడు-నేడు మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ సలహాదారు ఎ.మురళి,పాఠశాల విద్య కమీషనర్ సురేష్ కుమార్, పాఠశాల వసతులకల్పన కమిషనర్ కె. భాస్కర్ లతో కలిసి నాడు-నేడు,అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు, మౌలిక వసతుల కల్పన, రివాల్వింగ్ ఫండ్ జమ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్య శాఖాధికారులు, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్తలు, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పాఠశాల విద్య ప్రత్యేక ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాల్లో రెండవ విడతలో చేపడుతున్న జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లోని పనులు మొదటి దశ కంటే మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రెండవ దశ నాడు-నేడు పనులు 90శాతం వరకు ప్రారంభమయ్యాయని, ఇది శుభపరిణామమని అన్నారు. మిగిలిన 10 శాతం పనులు కూడా ఈ వారంలో ప్రారంభించి, వచ్చే వారానికి ప్రగతిని కనబరచాలన్నారు. ముఖ్యంగా అదనపు తరగతి గదులు, నాడు-నేడు, ప్రహరీగోడల నిర్మాణాలు పూర్తిఅవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నాడు-నేడుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని, తొలి దశలో పూర్తయిన నాడు-నేడు పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన తాగునీటి సరఫరా, మరుగుదొడ్లు, ట్యూబ్ లైట్లు,ఫ్యానులు,ఫర్నీచర్, గ్రీన్ చాక్ బోర్డ్, ఇంగ్లీష్ లాబ్, కాంపౌండ్ వాల్, పెయింటింగ్ తదితర పనులన్నీ జరిగినట్లుగా యాప్ నందు నమోదు చేయించాలన్నారు. రెండవ దశలో జరిగే నాడు - నేడు పనులు మరింత మెరుగ్గా ఉండాలని కోరారు. నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇంత పెద్ద ఎత్తున జరిగే ఈ కార్యక్రమం పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు చూడాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటుచేసి సమీక్షిస్తూ ఉండాలని, అలాగే జరిగిన పనులను పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. నిర్మాణాల అనంతరం వాటికి అవసరమైన గ్రీన్ బోర్డ్,ఫ్యాన్స్, ఎలక్ట్రికేషన్, తాగునీరు, తదితర అంశాలపై చర్యలు చేపట్టాలని అన్నారు. రెండవ దశ నాడు నేడు పనులు కోసం ఇస్తున్న రివాల్వింగ్ ఫండ్ విషయంలో తలెత్తే సాంకేతిక సమస్యలను పరిష్కరించామని, ఆ నిధులతో పనులు ప్రారంభించాలని, ఆర్.ఎఫ్ అందని వారి ఖాతాల వివరాలు అందజేయాలని కోరారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్షా సమావేశం లో జిల్లాలో జరుగుతున్న పనుల ప్రగతిని వివరించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు ప్రణాళిక రూపొందించ నున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాలలో భవనాల నిర్మాణానికి ఎక్కువ నిధులు అవసరం అవుతాయని, ఆ ప్రాంతాలలో నిర్మాణానికి ఎక్కువ నిధులు ఖర్చు చేయుటకు ప్రతిపాదనలు మంజూరు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో సంయుక్త కలెక్టర్ ఒ. ఆనంద్, సబ్ కలెక్టర్ భావన, జిల్లా సీటియాబమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్ర రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈ ఈ ప్రభాకర్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి ఎం.వి.జి.కృష్ణాజీ, జిల్లా పంచాయితి అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అదికారి బ్రహ్మాజీ యితర అధికారులు పాల్గొన్నారు.

పాక్‌కు ఎఫ్16 యుద్ధ విమాన పరికరాలు

న్యూఢిల్లీ: పాకిస్థాన్‌కు ఎఫ్16 యుద్ధ విమాన పరికరాలను అమ్మేందుకు బైడెన్ సర్కార్ ఆమోదం తెలిపింది. సుమారు 450 మిలియన్ల డాలర్ల విలువైన ఎఫ్-16 విమాన పరికరాలను అమ్మేందుకు అమెరికా సిద్ధమైంది. భవిష్యత్తులో పాక్‌ను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా చెబుతోంది. బుధవారం రిలీజ్ చేసిన నోటిఫికేషన్‌లో అమెరికా కాంగ్రెస్ ఈ విషయాన్ని వెల్లడించింది. ఎఫ్-16లతో పాటు సంబంధిత ఎక్విప్మెంట్‌సు సుమారు 450 మిలియన్ల డాలర్లకు అమ్మేందుకు ఆమోదం తెలిపినట్లు యూఎస్ కాంగ్రెస్ పేర్కొన్నది. ఈ అమ్మకానికి సంబంధించి డిఫెన్స్ సెక్యూర్టీ కొఆపరేషన్ ఏజెన్సీ డ్రువీకరణ ప్రకటన చేసింది.పాకిస్థాన్‌లో పనిచేసిన మాజీ భారత హై కమిషనర్ పార్థిసారథి మాట్లాడుతూ.. ఎఫ్-16 యుద్ధ విమానాల అమ్మకంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆ విమానాల్లో అడ్వాన్స్‌డ్ రేడార్, మిస్సైల్ సామర్థ్యం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

అయితే ఫైటింగ్ అంశంలో పాకిస్థాన్‌కు ఒకరకంగా ఆధిపత్యం ఉన్నట్లే అవుతుం దని ఆయన అన్నారు. పాక్‌కు ఎఫ్-16 విమానాలను అమ్మడం ఆందోళన కరంగా భావించాలని ఆయన తెలిపారు. అమెరికాకు ఆ సంకేతాన్ని పంపించాలని కూడా పార్థిసారథి తెలిపారు. ఈ అంశాన్ని ఏరకంగానూ విస్మరించరాదు అని ఆయన అభిప్రాయపడ్డారు.

82 వేల మంది భారతీయ విద్యార్థులకు అమెరికా వీసాలు

న్యూఢిల్లీ: భారతీయ విద్యార్థులకు రికార్డు స్థాయిలో స్టూడెంట్ వీసాలను అమెరికా జారీ చేసింది. 2022 సంవత్సరానికి 82 వేల స్టూడెంట్ వీసాలు ఇచ్చినట్లు ఇండియాలోని యూఎస్ మిషన్ వెల్లడించింది. అమెరికాలో చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో 20 శాతం మంది భారతీయులే ఉన్నట్లు తెలుస్తోంది. కోవిడ్ మహమ్మారి వల్ల గత రెండేళ్లు వీసా జారీలో జాప్యం జరిగిందని, కానీ ఈసారి రికార్డు స్థాయిలో విద్యార్థులకు వీసాలు అందడం సంతోషకరంగా ఉందని అమెరికా అధికారి పాట్రీసియా లాసినా పేర్కొన్నారు. ఈ ఏడాది వేసవిలో సుమారు 82 వేల స్టూడెంట్ వీసాలను జారీ చేసినట్లు తెలిపారు. న్యూఢిల్లీ, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా నగరాల్లో స్టూడెంట్ వీసాలకు ప్రాసెసింగ్ జరిగినట్లు పాట్రీసియా చెప్పారు.

ఆరు సంవత్సరాల ఇంటర్నేషనల్ కొలాబరేటివ్ ప్రోగ్రామ్‌కు సంబంధించి 2022-23 సంవత్సరానికి దరఖాస్తుల స్వీకరణ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్‌టియుకె కాకినాడ మరియు స్వీడన్‌లోని బ్లెకింగే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి (బిటిహెచ్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 6సంవత్సరాల (3+2+1) ఇంటర్నేషనల్ కొలాబరేటివ్ ప్రోగ్రాం (ఐసిపి) మరియు జెఎన్‌టియుకె, అమెరికాలోని యూనివర్శిటీ ఆఫ్ నార్తర్న్ అయోవా (యుఎనఐ)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 4 సంవత్సరాల (3+1) ఐసిపి ప్రోగ్రామ్‌లకు సంబంధించి 2022-23 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జెఎన్‌టియుకె రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత తెలిపారు.

ఆరేళ్ల ఐసిపి ప్రోగ్రామ్‌లో భాగంగా సిఎస్ఈ, సిఎస్ఈ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్) మరియు ఈసిఈ కోర్సులను అందిస్తున్నామని, నాలుగేళ్ల ఐసిపి ప్రోగ్రామ్‌లో భాగంగా ఈఈఈ కోర్సును అందిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొ.పి.కృష్ణమోహన్ తెలిపారు. జెఈఈ మెయిన్స్, ఏపి ఈఏపిసెట్ / టిఎస్ ఈఏపిసెట్‌లలో అర్హత సాధించిన విద్యార్థులు జెఎన్‌టియుకె వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈనెలాఖరు వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

అదేవిధంగా జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె), యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసారావుపేట (యుసిఈఎన్)లలో ఎన్ఆర్ఐ కోటాలో బీటెక్ సీట్ల భర్తీ కొరకు ఈనెలాఖరు వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.

అలాగే జెఎన్‌టియుకె మరియు అమెరికాలోని సిఎంయు వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎంబిఎ (సిఎంయు) కోర్సునకు సంబంధించి ప్రవేశాలకు ఈనెలాఖరు వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. అభ్యర్థులు జిమాట్-2022 ప్రవేశ పరీక్షలలో అర్హత సాధించి ఉండాలని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొ.పి.కృష్ణమోహన్ తెలిపారు. పూర్తి వివరాలను జెఎన్‌టియుకె వెబ్‌సైట్ www.jntuk.edu.in ద్వారా తెలుసుకోవచ్చునన్నారు.

ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవర పాలెం పెదరామస్వామి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ లక్ష్మీ గణపతి హోమం ను గణేష్ మాల ధారణ భక్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి వైఎస్ఆర్సిపి పార్లమెంట్ పార్టీ పరిశీలకులు దాడి రత్నాకర్ హాజరయ్యారు కార్యక్రమంలో కొణతాల సత్యనారాయణ ,మళ్ళ. రాజు, 80 వార్డు కొణతాల భాస్కర్, కర్రి శ్రీనివ్రాయణ, కోరిబిల్లి పరి కొరుమిల్లి ఆరుద్ర, పెంటకోట చిన్న, సూరిశెట్టి ఉమా, పెంటకోట పూర్ణచంద్ర, మొల్లేటి రాధాకృష్ణ, శరణం గోపి, కొణతాల అరుణ్, స్థానిక మహేష్, బొడ్డెడి శ్యామ్ , కర్రి వెంకట్, పెతకం శెట్టి చంద్ర , మల్ల ఉమా మహేష్,స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

అభివృదే నా ధ్యేయం : కార్పొరేటర్ బోండా

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక జోనల్ కార్యాలయ పరిధిలో వడ్లపూడి పరిసర ప్రాంత లో అభివృద్ధి నా కర్తవ్యం అని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేయటమే ధ్యేయంగా వున్నానని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,87 వార్డు కార్పొరేటర్ బోండా జగన్ అన్నారు. వార్డు పరిధిలో పలు అభివృద్ధి పనులు గురువారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. సదురు రోడ్లు, కాలువల పరిశీలించారు. జీవీఎంసీ అధికారులు తో పరిశీలించి శిలా పలకం ఏర్పాటు పై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వర్క్ ఇన్స్పెక్టర్ నాయుడు కాంట్రాక్టర్ సిబ్బంది ఏమి నీటి కార్యదర్శి చరణ్. స్థానిక నాయకులు పి దానయ్య. నాగేశ్వరరావు . రమణ. నాగేశ్వరరావు గండెపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

కాస్ట కాస్ట రైట్స్

టెండరు ప్రకటన నం. WAT-TRD-08-22-23 DT020922

ఏవన పేరు దాని సవరణలోతో:

వాల్తేరు డివిజనలో విజయనగరం వద్ద ట్రాక్షన్ సబ్ స్టేషన్ ప్రతిపాదిత ఎనర్జీ ఆడిట్ స్టడీ.

టెండరు విలువ (రూ.): 6,50,000/-, బయానా: రూ.13,000/-, టెండరు ఫారం ధర: రూ.2360/-, పని పూర్తి చేయాలికాలం: 30 రోజులు.

టెండరు మూసివ్వే తేది మరియు సమయం: 26.09.2022న 1500 గంటలు

ఈ టెండరుపై మాన్యువల్ టెండర్లు స్వీకరించబడవు. మరియు ఇమెయిల్ స్వీకరించబడదు. పై ఇ-టెండర్ డాక్యుమెంట్లతో కేవలం పూర్తి సమాచారం వెబ్సైట్ http://www.ireps.gov.inలో లభ్యమగును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (TRD)/ వాల్తేరు

PR-461/N/22-23

దివ్యాంగ మిత్ర, భారత్

ఇ-టెండరు నోటీస్ నం. 394/ టీఅండ్ఎం/డబ్ల్యు/ఎస్ఈ ఆర్ 06.09.2022

బిగువ సంతకం చేసిన వారు బిగువ తెలియని పనులు కొరకు 28.09.2022 గం. 15.30 గంటల వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

ప.నెం. 1 టెండరు విలువ: 2536 ఎస్ఆర్ డీఆర్ఎం/ డీఆర్ఎం: ఎన్ పని వివరణ : ఎస్ఆర్ఎం:II : : ఎస్ఆర్ఎం-ఎస్ఆర్ఎం పెండింగ్ పిక్చర్లు, అలంబాలు మరియు నం. 118ఎ (ఎస్ఎం నం. 96) అక్రమిత పనులు. ఎస్ఆర్ఎం:II : : ఎలక్ట్రిషన్-ఎస్ఆర్ఎం పిక్చర్లతో అలంబాలు నం. 76ఎ (ఎస్ఎం నం. 22) మరియు టిఆండ్- ఆర్ఎంఎల్ పిక్చర్లతో అలంబాలు నం. 262 (ఎస్ఎం నం. 60ఎబి అధ్యక్షత్రిక పనులు. ఎస్ఆర్ఎం:III : : ఎస్ఎం-పిఆర్ఎం-ఎస్ఆర్ఎం పిక్చర్లతో అలంబాలు (ఎస్ఎం నం. 67,72,92,93,79 & 98) లంచనగా విలువ (రూపాయలలో 24706233/- జరీబీ సిక్యూరిటీ (రూపాయలలో 273500/-

ప.నెం. 2 టెండరు విలువ: 2537 ఎస్ఆర్ డీఆర్ఎం/ డీఆర్ఎం: డబ్ల్యు పని వివరణ : ఆర్ఎంఎల్-ఎస్ఆర్ఎంలో పిక్చర్ యందు మౌలాపూలో రోర్టు మరియు వరిశోధన స్థేషన్ వద్దను మరియూరాకి విధానంలో చెట్టు నాటుట. అంచనా విలువ (రూపాయలలో 5792458/- జరీబీ సిక్యూరిటీ (రూపాయలలో 115900/-

1. ఆన్లైన్ ద్వారా ఈ-బిడ్లు సమర్పించుటకు చివర తేది గం. 15.30లు. 28.09.2022 పూర్తి వివరములకు మా వెబ్సైట్ www.ireps.gov.in సందర్శించండి.

2. ఏవైనా జతర సమాచారం/సవరణలు ఈ-పోర్టల్ www.ireps.gov. ద్వారా తెలుపబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్ (మరుదు), గుంటూరు

ఇ-టెండరు నోటీస్ నం. వికే/ఇ.219//2022/6.తేది: 05.09.2022

బిగువ సంతకం చేసిన వారు బిగువ తెలియని పనులు కొరకు చెల్లబాటు రూ'లు'రైడ్ ఎల్జీకిల్ కాంట్రాక్టర్స్ లైసెన్స్ కలిగిన వారి నుండి 15.10.2022 గం. 14.45 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ వర్క్షాప్ మేనేజర్ దక్షిణ మధ్య రైల్వే వేగోన్ వర్క్షాప్, గుంటూరు, ఎల్జీకిల్ బ్రాంచ్-521 241 వారు 15.10.2022 గం. 14.45 వరకు సీల్డు టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

ప.నెం. 1 టెండరు నెం: జకే.ఇ/29//197 పని పేరు : వేగన్ వర్క్షాప్ గుంటూరు వద్ద 500కి హైడ్రాలిక్ ప్రెస్, 20టి లిఫ్ట్ ట్రక్, యాక్సిల్ జాక్స్ బల్లంగ్ మరియు బల్లాన్సింగ్ కేక్, పీఎస్కే పాల్లర్ ఓల్ లేకేలు మధ్యన్ సరఫరా చెయ్యుట. అంచనా విలువ (రూపాలలో 9,70,872/- ధరావతిన్ (రూపాలలో 19,417/- పూర్తి చేయు కాలం: జాలుగు నెలలు టెండరు ఫారం ఖరీదు వెల: రూ. 2000/- (రూ. 500/- ఎస్సీకి అరహం)

ఆన్లైన్ ద్వారా ఈ-బిడ్ సమర్పణకు చివర తేది 15.10.2022 సమయం: 15.00లు. పూర్తి వివరములు కొరకు మా వెబ్సైట్ www.ireps.gov.in ను 05.09.2022 గం. 15.00 వరకు సందర్శించండి. ఏవైనా జతర వివరములు/సవరణలు ఈ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలుపబడును.

చీఫ్ వర్క్షాప్ మేనేజర్, డబ్ల్యుడబ్ల్యుఎస్, గుంటూరు

A1063

టెండరు ప్రకటనలు/వివరాలు/ విలువధరలు, మరియు టెండరు దాఖ్యమెంట్లు వెబ్సైట్లలో కొరకు వెబ్సైట్ "http//www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

భక్తులకు ప్రసాదాన్ని వడ్డిస్తున్న టీడిపి నాయకులు



అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9 వ వార్డు హనుమంతువాక రామాలయం వీది లో వినాయకవవిధి ఉత్సవాలలో సందర్భంగా గురువారం మధ్యాహ్నం మహా అన్నసంతర్పణ కార్యక్రమం స్థానిక సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఎస్సీసెల్ పార్లమెంట్ అధ్యక్షులు , 9 వ వార్డు టిడిపి ఇన్ ఛార్జ్ బుడుమూరి గోవింద్, 9 వ వార్డు అధ్యక్షులు అక్కరమని రాంబాబు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని స్వామివారి అన్న ప్రసాదాన్ని భక్తులకు వడ్డీ వడ్డించారు. భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు . ఈ కార్యక్రమం లో దబ్బి వెంకటరావు, ముకేశ్, పాపారావు, బాదురు బాలరాజు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

శిశువుల సంరక్షణా కేంద్రానికి వెంటనే మరమ్మత్తులు చేయించండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లా ప్రధాన కేంద్ర ఆసుపత్రిలో గల నవజాత శిశు సంరక్షణ కేంద్రం మరమ్మత్తులు వెంటనే చేయించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. పాడేరు జిల్లా కేంద్ర ఆసుపత్రిని అక్కిరకంగా తనిఖీ చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, అవసరమైన ఆక్సిజన్ అందుబాటులో ఉంచుకోవాలని, ఖాళీ సిలిండర్లను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీసారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. టాయిలెట్స్ డ్రైనేజ్ వ్యవస్థ బాగులేనందున వెంటనే తగు మరమ్మత్తులు చేయించాలని ఎపిఎంఎస్ఐడిసి అధికారులను ఆదేశించారు.



ప్రతి కేసు ఆరోగ్యశ్రీ కింద నమోదు చేయాల్సిందేనని స్పష్టం చేసిన కలెక్టర్ ఆరోగ్యశ్రీ లేని వారి వివరాలు అందజేస్తే అర్హతల మేరకు వారికి ఆరోగ్యశ్రీ కార్డు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్లు, స్పెషలిస్ట్ డాక్టర్, వైద్య సిబ్బంది వివరాలు అందిస్తే ఖాళీల భర్తీకి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

అనంతరం బ్లడ్ బ్యాంకు ను సందర్శించిన కలెక్టర్ బ్లడ్ బ్యాంకు లో అవసరమైన ఎక్స్మ్యూంట్, రక్త నిల్వలకు లైసెన్స్ కొరకు ప్రతిపాదనలు పంపించటం జరిగిందని, ఢిల్లీ స్థాయిలో లైసెన్సు కోసం పరిశీలించాలని సూచించారు. బ్లడ్ బ్యాంకు కేంద్రంలో కుడా టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆసుపత్రి పర్యవేక్షకులు డా. శంకర్ ప్రసాద్, స్పెసలిస్ట్ డా. సాయి, గైనకాలజిస్ట్ డా.శ్రీలత, తదితరులు ఉన్నారు.

డైట్ కళాశాలలో డ్రగ్స్ నివారణ పై అవగాహన సదస్సు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి అనకాపల్లి దిశ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం డ్రగ్స్ వినియోగం ఎక్కువగా జరుగుతుందని ఇది చాలా ప్రమాదకరమని విద్యార్థులు దీనిని పూర్తిగా వ్యతిరేకించాలని ఆమె కోరారు. డ్రగ్స్ కు విద్యార్థులు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది చాలా బాధాకరమని ఆమె అన్నారు.

డ్రగ్స్ అమ్మకాలు ఎక్కడ జరిగినా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు సమాచారం తెలిసిన 14500 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాల్సిందిగా ఆమె విద్యార్థులను కోరారు. ముఖ్యంగా డ్రగ్స్ ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి వంటి వాటితో తయారవుతున్నాయని, గంజాయి రవాణా గురించి లేదా వాడకం గురించి తెలిసిన వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాల్సిందిగా ఆమె కోరారు. డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే అనర్థాలను ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె ఎస్ ఈశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ కిరణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక నగర్‌లో భారీ అన్నసమారాధన

పరవాడ, (విశాఖ సమాచారమ్): శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవం సందర్భంగా 79 వ వార్డు లంకెలపాలెం పరిధి వినాయక నగర్ లోగురువారం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పాల్గొని అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక యువజన సంఘ సభ్యులు .గ్రామ పెద్దలు దాము రౌతు అర్జున్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు .అలాగే లంకెలపాలెం పరిధిలో ఎస్సీ కాలనీలో మరియు గంజ పేట లో జరిగిన అన్నసమారాధన లో 85 ,79 వార్డ్ కార్పొరేటర్ లు ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ , రౌతుశ్రీనివాస్ ,మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

ఖర్చులు నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీలో భవన నిర్మాణాలకు మంజూరు చేసిన నిధులు ఖర్చుల వివరాలను అన్లైన్లో నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐటిడిఏ పి ఓ రోణంకి గోపాల కృష్ణ ఆదేశించారు . బుధ వారం 11 మండలాల ఎంపిడి ఓ లు , ఉపాధి హామీ అధికారులు , సిడిపి ఓలు , ఇంజనీరింగ్ అధికారులతో ఆయన క్యాంపు కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ భవనాలు , రైతు బరోసా కేంద్రాలు , గ్రామ సచివాలయం భవనాలు , మన బడి నాడు నేడు రెండవ విడుపనులు వేగంగా నిర్దిష్టమైన

సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు . నిర్మాణపు పనుల్లో పటిష్టమైన నాణ్యతలు పాటించాలన్నారు.

సిడిపి ఓలు అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలను పర్యవేక్షించాలని చెప్పారు . మండలాల వారీగా మంజూరైన నిధుల వివరాలను అడిగోలునుకున్నారు . మన బడి నాడు నేడు పనులు ఎం ఓ యులను నాడు నేడు వెబ్సైట్లో నమోదు చేయాలన్నారు . జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న మిషన్ అమృత్ సరోవర్ , లేబర్ మెటలైజేషన్ , జగనన్న స్వచ్ఛ సంకల్పం , చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ , జాబ్ కార్డుల క్రమబద్ధీకరణ వంటి అంశాలపై ఉపాధి హామీ అధికారులు ఎంపిడి ఓలతో సమీక్షించారు . చెత్త నుండి సంపద తాయారీ కేంద్రాలను వినియోగం లోకి తీసుకుని రావాలన్నారు . ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇణ డివి ఆర్ ఎం రాజు , డి ఇ ఓ డా.పి.రేమేష్ 11 మండలాల ఎంపిడి ఓలు , ఎపి ఓలు , ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ యాత్ర సజావుగా సాగాలని పూజలు

పరవాడ, (విశాఖ సమాచారమ్)బీ రాహుల్ గాంధీ జోడో యాత్ర సజావుగా సాగాలని పెందుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర పి. సి. సి అధ్యక్షులు శైలజనాథ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ ఆర్ రాజులు నాయుడు, కే ఎస్ ఏ రామయ్య నాయుడు గురువారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుల నాయుడు మాట్లాడుతూ 2024 కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవటం ఖాయమని అన్నారు.

తెలుగుయువత నిరుద్యోగ చైతన్య యాత్రను జయప్రదం చేయండి

గాజువాక, (విశాఖ సమాచారమ్): తెలుగుయువత నిరుద్యోగ చైతన్య యాత్రను జయప్రదం చేయండి అంటూ ప్రసాదుల శ్రీనివాస్ ఎన్నికలకు ముందు ఏటేటా ఉద్యోగ నియామక క్యాలెండరు విడుదల చేస్తానని కళ్ళబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి 3 సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవడం ఈ ముఖ్య మంత్రి చేతకానితనానికి నిదర్శనం అని గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ విమర్శించారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుయువత ఆధ్వర్యంలో శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు తలపెట్టిన నిరుద్యోగ రణం కార్యక్రమం రేపు గాజువాక నియోజకవర్గంలో బిసి రోడ్డు ఎన్టీఆర్ విగ్రహం నుంచి మొదలై పాత గాజువాక కూడలిలో ముగుస్తుందని, గాజువాక నియోజకవర్గ నిరుద్యోగులు యువత ప్రజలు అధిక సంఖ్యలో నిరసన ర్యాలీలో పాల్గొని ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువత ప్రధాన కార్యదర్శి పేంటీ రాజు , గాజువాక నియోజకవర్గ యువత అధ్యక్షా ప్రధాన కార్యదర్శిలు బలగ బాలు నాయుడు, రాము ,శ్రవణ్ , నరేష్ , సింహాద్రి,పోలా రాజు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారము అమ్మాయిలకు 18సం. లోపు అబ్బాయిలకు 21.సం. లోపు పెళ్లి చేస్తే చట్ట రీత్యా నేరమని జిల్లా బాలల సంరక్షణ అధికారి ఏ.సత్యనారాయణ తెలిపారు. గురువారం ఎలమంచిలి రైల్వే స్టేషన్ రోడ్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాలికలకు బాల్య వివాహ నిషేధ చట్టం 2006, బాలల అక్రమ రవాణా గురించి వాటి నిరోధానికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఆయన వివరించారు. చట్టము పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు., బాల్య వివాహాలు వలన కలిగే సామాజిక, ఆరోగ్య సమస్యల గురించి తెలియజేశారు. ఎవరికైనా బాల్యవివాహము జరుగుతున్నట్లు తెలిస్తే తప్పనిసరిగా 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేసి సమాచారమును ఇవ్వాలన్నారు. బాలల హక్కులు, చట్టాలు గురించి కౌన్సిలర్ నిహెచ్ సత్యనారాయణ, తెలియజేశారు. ఈ కార్యక్రమములో ప్రధాన ఉపాధ్యాయులు బీవీఎస్ సాయిబాబా, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు దేవర రామకృష్ణ, ఎసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.కె రజాన్ బీబి స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గాంధీ గోవింద్ జన్మదిన వేడుకలు

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): అభిమానులు,వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తల సందడి మధ్య ఘనంగా నిర్వహించారు.గురువారం స్థానిక హోటల్ లో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలకు పార్టీలకతీతంగా పలువురు నాయకులు,కార్యకర్తలు హాజరై బొకేలతో,పూలమాలలతో సత్కరించి గోవింద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబసభ్యులు,వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కేరింతల మధ్య గోవింద్ కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా హాజరైన పలువురు నాయకులు మాట్లాడుతూ గోవింద్ రాజకీయ భవిష్యత్తు మరింత దేదీప్యమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు.అనంతరం పేదమహిళలకు చీరలు,పళ్ళు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ తమ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిగా చేసేంతవరకు అలుపెరుగని పోరాటం చేస్తానని ప్రకటించారు.విశాఖలో పార్టీని మరింత బలోపేతం చేసేదిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పిన పలువురు ప్రముఖులకు, నాయకులకు, కార్యకర్తలు,అభిమానులకు గోవింద్ ధన్యవాదాలు చెప్పారు.

శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష (రి సర్వే) పథకాన్ని వేగవంతం చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష (రి సర్వే) పథకాన్ని వేగవంతం చేయాలని భూపరిపాలన కమిషనర్ సాయి ప్రసాద్ జిల్లా కలక్టర్ ను ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష (రి సర్వే) ప్రగతిపై వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో విజయవాడ నుంచి గురువారం భూపరిపాలన సెక్రెటరీ అహ్మద్ బాబు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూపరిపాలన కమిషనర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ రీసర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. వివాదాలు లేని భూరికార్డుల రూపకల్పనకు ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో భూసర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. భూరికార్డుల సవరణ, 22ఏ, మ్యుటేషన్స్ కోసం అందిన దరఖాస్తులపై వీఆర్వోలు, తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో విచారణలు జరిపి పరిశీలించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి గడువులోపల రీసర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కే.ఎన్. విశ్వనాథన్ , అర్బన్ హసేన్ సాహెబ్, సర్వే విభాగం సహాయ సంచాలకులు ఆర్.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

13 వ వార్డు లో అభివృద్ధి పనులకు శ్రీకారం

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13 వార్డు , సైనాపిల్ కాలనీ శ్రీ క్రిష్ణ పురం లో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో రూ . 35.15 లక్షల రూపాయలతో కాలువలు, మరమ్మత్తులు పనులకు గురువారం శంకుస్థాపన చేసారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యన్నారాయణ పాల్గొన్నారు. అనంతరం వారి చేతుల మీదగా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు .

ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు .

ఈ కార్యక్రమంలో ఎ.ఈ అప్పాజి, వర్క్ ఇన్స్పెక్టర్లు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు వార్డు మహిళా అధ్యక్షురాలు శిరీష, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బారావు, శ్రీను, కృష్ణ, వెంకట్ రెడ్డి, భాస్కర్ ,గోవింద్, బేతా దుర్గారావు, పిల్లి వీర్రాజు, డాక్టర్. ఆర్ఎస్ నాయుడు గోపాల్ ,గోవింద్, బాబురావు, పోలరావు, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ విద్య....అందరిదీ బాధ్యత

విజయనగరం: ప్రజలందరినీ అక్షరాస్యులను చేయడానికి, ప్రతీఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. చిట్టిగురువులు కార్యక్రమం ద్వారా జిల్లా సంపూర్ణ అక్షరాస్యత దిశగా అడుగులు వేస్తాందని ప్రకటించారు.

జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవాన్ని, జొన్నవలస జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్సిలు పాకలపాటి రఘువర్మ, డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు, ఇందుకూరి రఘురాజు, ఎంఎల్ఏ కోలగట్ల వీరభద్రస్వామి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అక్షరాస్యత ప్రాధాన్యతను, ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని, లక్ష్యాన్ని, జిల్లా వయోజనవిద్యాశాఖ డిడి కోట్ల సుగుణాకరరావు ముందుగా వివరించారు. ప్రతీఒక్కరూ చదువుకోవాలన్న ఉద్దేశంతో, సెప్టెంబరు 8న ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవాన్ని జరుపుకోవాలని, 56 సంవత్సరాల క్రితం యునెస్కో ప్రకటించిందని తెలిపారు. చిట్టిగురువులు కార్యక్రమం ద్వారా అక్టోబరు 02 నాటికి జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించేందుకు కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. అక్షరాస్యతా కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములవుతామని,స్వేచ్ఛ, శాంతి, సౌభాగ్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తామని సభికులచేత ప్రతిజ్ఞ చేయించారు. చిట్టిగురువులు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న 8 మంది విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, విద్య ప్రాధాన్యతను వివరించారు.

విద్యకు అత్యధిక ప్రాధాన్యత: ఈ సందర్భంగా ఎంఎల్ఏ కోలగట్ల వీరభద్రస్వామి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తాందని అన్నారు. ప్రజలను అక్షరాస్యులను చేసేందుకు ప్రభుత్వాలు ఎప్పటినుంచో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న చిట్టిగురువులు కార్యక్రమం ద్వారా జిల్లాలో శతశాతం లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పిల్లలే తమ పెద్దలకు చదువు చెప్పడం ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. చదువు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతీఒక్కరూ అక్షరాస్యతా కార్యక్రమంలో భాగస్వాములై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

విజయనగరం ఎంపిపి మామిడి అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎపిసి డాక్టర్ వివి స్వామినాయుడు, ఎంఎంసి ఛైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి కెల్ల శ్రీనివాసరావు, సర్పంచ్ కంది రమాదేవి, తాశీల్దార్ బంగార్రాజు, ఎంపిడిఓ గంటా వెంకటరావు, ఎంఇఓ రాజు, రహదారి భద్రతా కమిటీ సభ్యులు మజ్జి అప్పారావు, ఎంఎల్ఓలు, వయోజన విద్యాశాఖ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

విపత్తుల నిర్వహణపై అవగాహన కల్పించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విపత్తులు సంభవించిన సమయంలో సమర్థత, సమన్వయం, సన్నద్ధత కలిగి ఉండటం ఎంతో అవసరమని ఏయూ రెక్టార్ ఆచార్యకె.సమత అన్నారు. ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో విపత్తు నిర్వహణపై నిర్వహిస్తున్న ఐడిఆర్‌సి కోర్సును ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సహజ విపత్తులు, మానవ ప్రమేయం కారణంగా ఏర్పడే విపత్తులను నేడు మనం చూస్తున్నామన్నారు. విపత్తులపై తగిన అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులకు విపత్తులు సంభవించిన సందర్భంలో అనుసరించాల్సిన విధానాలపై అవగాహన అందించాలన్నారు. ఇటీవల ప్రపంచాన్ని కుదిపేసిన కోవిడ్ విపత్తును అందరూ సమిష్టిగా పనిచేస్తూ నియంత్రించడం సాధ్యపడిందన్నారు. దీనిని నిరోధించడానికి విభిన్న వ్యూహాలను, విధానాలను అనుసరించిన సందర్భాలను ఉదహరించారు.

విపత్తులు సంభవించిన సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం ఎంతో అవసరమన్నారు. వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన వ్యవస్థను కలిగి ఉన్నామన్నారు. విభిన్న రంగాల నిపుణులు అందించే సూచనలు, జ్ఞానం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు.

కార్యక్రమంలో హెచ్ఆర్‌డిసి సెంటర్ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్,ఆచార్య శ్యామల, డాక్టర్ రాజమాణిక్యం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో 33 మంది డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విశ్వవిద్యాలయ ఆచార్యులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగ పడే పనులు చేయండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రజలకు ఉపయోగపడే నిర్మాణపు పనులు చేయాలని ఐటిడి ఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు . గురువారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పాడేరు నియోజక వర్గం పరిధిలోని గిరిజన సంక్షేమశాఖ , పంచాయతీరాజ్ , గ్రామీణ నీటి సరఫరా , ఎపి ట్రాన్స్కో , ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయానికి రూ .20 లక్షల నిధులు విడుదల చేస్తాందని వాటితో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులను చేపట్టాలన్నారు . తాగునీటి పనులు , సిసి రోడ్లు , మురుగుకాలువల నిర్మాణాలు , కల్వర్టులు , విద్యుత్ సౌకర్యాల కల్పన వంటి పనులు చేయాలని సూచించారు . స్థానిక శాసన సభ్యులు గుర్తించి సూచించిన పనులను చేపట్టాలన్నారు.

సచివాలయం పరిధిలో అత్యవసర పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు . రాష్ట్ర ప్రభుత్వం జారీ పొందుపరిచిన నిబంధనలు మేరకు పనులు నిర్వహించాలన్నారు. మన బడి నాడు నేడు పనులు ప్రారంభించే సమయంలో స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించి ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు . వేసిన జి ఓ నెం .123 లో సచివాలయానికి రూ .20 లక్షల నిధులు పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులు పరిష్కారానికి ప్రభుత్వం రూ .20 లక్షల నిధులు మంజూరు చేస్తాందన్నారు . ప్రజల నుంచి సామాజిక పరమైన అవసరాలు. తీర్చడానికి ఆయా నిధులు వినియోగించాలన్నారు . మండలస్థాయి అధికారులు పాల్గొంటున్నారని సంతృప్తి వ్యక్తం చేసారు . నియోజవర్గం పరిధిలో చేయవలసిన అభివృద్ధి పనుల జాబితాను పి ఓకు అందజేసారు . గుర్తించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని కోరారు . ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డివి ఆర్ ఎం రాజు , పంచాయతీ రాజ్ ఇ ఇ కొండయ్య పడాల్ , గిరిజన సంక్షేమ శాఖ , పంచాయతీ రాజ్ , గ్రామీణ నీటి సరఫరా విభాగం , ఎస్ . ఎం ఐ డి ఇలు తదితరులు పాల్గొన్నారు.

సంజయ్ గాంధీ కాలనీలో గణపతి నవరాత్రులు

స్వామివారిని దర్శించుకున్న అక్కరమాని వెంకటరావు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9వార్డు సంజయ్ గాంధీ కాలనీ లో వినాయక చవితిని పురస్కరించుకొని గణపతి నవరాత్రులు సంజయ్ గాంధీ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రులు లో భాగంగా మండపం ఎదుట దీపారాధన , అన్నదానం , నిర్వహించారు. యూత్ కమిటీ ఆహ్వానం మేరకు విశాఖ తూర్పు నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు అక్క రమాని వెంకటరావు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన కు యూత్ సభ్యులు శాలువా కప్పి పూల దండలతో సత్కరించారు. స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని 10 వ తేదీ శనివారం సాయంత్రం నుంచి మేళ తాళాలతో డీజే సౌండ్స్ , కోలాటాలు , యూత్ డ్యాన్సులతో కడురమ్యంగా జరిపిస్తామని సంజయ్ గాంధీ కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఆ రోజున గ్రామ పెద్దలు , సీనియర్ యూత్ , గ్రామ ప్రజలు , యూత్ సభ్యులు అందరూ హాజరుకావాలని కోరారు . వినాయక చవితి ఈ ఉత్సవాలకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ఆసుపత్రి అభివృద్ధి సలహా సమావేశం

పరవాడ, (విశాఖ సమాచారమ్)పీ పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పరవాడ మరియు వాడచీపురుపల్లి యొక్క ప్రగతి పై పరవాడ మండల ఎంపీపీ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అభివృద్ధి సలహా కమిటీ అధ్యక్షులు పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరవాడ మరియు వాడచీపురుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలని మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తామని ఎంపీపీ, ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ చైర్మన్ పైల వెంకట పద్మ లక్ష్మి అన్నారు. అభివృద్ధి సలహా కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. కమిటీ చైర్మన్ గా పైల వెంకట పద్మ లక్ష్మి (ఎంపీపీ), కన్వీనర్లు గా డాక్టర్ రవీంద్ర రంజిత్, కనక అప్పారావు (వైద్యాధికారులు), సభ్యులు గా వి.హేమసుందరరావు (ఎంపీడీఓ), వి.ప్రకాషరావు (తహసీల్దార్) , సిరిపురపు అప్పలనాయుడు (పరవాడ సర్పంచ్) , పెదిశెట్టి పూజ (భరణికం సర్పంచ్), శివలంక లక్ష్మి(వాడచీపురుపల్లి సర్పంచ్), చింతకాయల సుజాత (ముత్యాలమ్మపాలెం సర్పంచ్) లను ఎన్నుకోవడం జరిగింది. పరవాడ వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర రంజిత్ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు జి. ఓ 120 ప్రకారం ఈ కమిటీ లు ను ఏర్పాటు చెయ్యడమైనదని వీటిని సొసైటీ రిజిస్ట్రేషన్ చేసి తదుపరి కార్యక్రమాలు నిర్వహణ జరుగుతుంది అని తెలియచేసారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కోసం చెయ్యాల్సిన పనులు గురించి చర్చించారు. ఈ సందర్భంగా పైల వెంకట పద్మ లక్ష్మి మాట్లాడుతూ మండల అధికారులు నుండి మరియు ప్రభుత్వం నుండి ఆసుపత్రులు యొక్క అభివృద్ధి నిమిత్తం తమ వొంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియ చేశారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా వైరస్ సృష్టించిన విపత్కర పరిస్థితులలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించి ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రభుత్వ వైద్యులు ,వైద్య సిబ్బంది సేవలు స్ఫూర్తిదాయకమని అని అన్నారు. అదే విదంగా ఆరోగ్య సిబ్బంది అందరూ అంకిత భావంతో పనిచేయాలని అని అన్నారు , ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తుంది అని , నాడు నేడు పనులు కింద ప్రభుత్వ ఆసుపత్రులకు కావలిసిన వసతులు కల్పించి అభివృద్ధి పథంలోకి నడిపిస్తుంది అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నాయుడు, వైద్య ఆరోగ్య సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం
అతిథులకు.... ప్రతినిధులకు...
స్వాగతం... సుస్వాగతం.
ప్రియమైన రచయితల సాహిత్య సంక్షేమ సంఘం
రిజిస్టర్డ్ నెం. 282/2019
నిర్వహణలో
జాతీయస్థాయి
సాహిత్య సంబరాలు
9,10,11 SEPTEMBER 2022
సింహాచలం, విశాఖపట్నం
తేది : సెప్టెంబర్ 9,10,11 (శుక్ర, శని, ఆదివారాలు)
సమయం : ఉదయం 9 గం నుంచి రాత్రి 9 గం వరకు
వేదిక : శ్రీస్వామి కళ్యాణ మండపం, ప్రియాగార్డెన్స్, సింహాచలం, విశాఖపట్నం.
విశాఖ ప్రియమైన రచయితల సాహిత్య సంక్షేమ సంఘం
(రిజిస్టర్డ్ నెం: 282/2019)
డోర్ నెం: 7-50, శ్రీసాయి నిలయం,
సింహాచలం, విశాఖపట్నం-530028
సెల్ నెం: 9951171696,7989725052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.